


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
జనవరి 28, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



## మళ్లీ రేషన్ కార్డుల దరఖాస్తులు

- తెలంగాణలో కొత్త రేషన్ కార్డు కోసం మళ్లీ దరఖాస్తులు.. ఈసారి మీసేవలో..
- మీసేవలో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ సూచన
- ఫిబ్రవరి నెలాఖరు వరకు గడువు
- ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నా మళ్లీ అప్లై చేయాల్సిందే
- దరఖాస్తుల స్క్రూటినీ కోసం తప్పదంటూ అధికారుల వివరణ

*తెలంగాణలో కొత్త రేషన్ కార్డు కోసం మీసేవలో దరఖాస్తు చేసుకోవాలంటూ ప్రభుత్వం సూచించింది. ఇప్పటికే ప్రజాపాలనలో దరఖాస్తులు సమర్పించినా సరే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెబుతున్నారు. స్క్రూటినీ కోసం కొత్తగా అప్లై చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలకు సూచిస్తున్నారు.*

# తెలంగాణలో కుల గణన

### సీఎం రేవంత్ సంచలన నిర్ణయం..!

### బీసీ, మైనార్టీ, గిరిజన సంక్షేమ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష

### కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.1 లక్షతో పాటు తులం బంగారం ఇచ్చేలా ప్రణాళికలు



- నియోజకవర్గానికో ఇంటిగ్రేటేడ్ ఎడ్యుకేషన్ హబ్
- ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు
- రాష్ట్రంలో అద్దె భవనాల్లో ఉన్న సంక్షేమ గురుకుల పాఠశాలలకు సంబంధించి పూర్తి వివరాలను అందించాలి
- ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేపట్టాలని అధికారులకు ఆదేశాలు
- ఎడ్యుకేషన్ హబ్‌ల నిర్మాణానికి కార్పోరేట్ సంస్థల సహకారం తీసుకోవాలని సూచన

**వార్తామిర్రర్, హైదరాబాద్**

తెలంగాణలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు నగదుతో పాటు తులం బంగారం ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రేవంత్‌రెడ్డి శనివారం బీసీ, మైనారిటీ, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ల అధికారులతో సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నియోజకవర్గానికో ఇంటిగ్రేటేడ్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేసేందుకు అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. గురుకులాలకు సొంత భవనాలకు స్థలాల గుర్తించాలని తెలిపారు. గ్రీన్ ఛానల్ ద్వారా డైట్, కాస్మోటిక్ ఛార్జీల చెల్లింపుల కోసం ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు మరింత ప్రయోజనం చేకూర్చాలని సీఎం రేవంత్ అధికారులకు తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలో కుల గణన చేపట్టనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం

## ప్రపంచ యుద్ధంపై చాట్ జీపీటీ హెచ్చరిక?



*రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-హమాస్ యుద్ధాల తరువాత మూడవ ప్రపంచ యుద్ధం సంభవించే అవకాశం ఉందని ప్రపంచంలోని పలు దేశాలు ఆందోళన ?వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) తన చాట్ జీపీటీలో మూడవ ప్రపంచ యుద్ధానికి సంబంధించిన అంచనాలను వెల్లడించింది. మూడవ ప్రపంచ యుద్ధం ప్రారంభమయ్యే ఆరు దేశాలు ఇవేనంటూ తన భవిష్యవాణి వెల్లడించింది.*





## ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికల పాత్ర కీలకం

**ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులు పత్రికలే**

**వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి**

మహేశ్వరం, వార్త మిర్రర్ ప్రతినిధి : ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికల పాత్ర ఎంతో కీలకమని మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు శ్రీమతి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ పత్రికలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా యని పేర్కొన్నారు. శనివారం నాడు వార్త మిర్రర్ తెలుగు దిన పత్రిక 2024 నూతన క్యాలెండర్ ను మహేశ్వరం ఎంపిడిఓ కా ర్యాలయం ఆవరణలో మహేశ్వరం ప్రజాప్రతినిధులు అధికా రులు నాయకుల సమక్షంలో ఆమె ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి సమస్యను ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ అధికారులకు తెలియపరుస్తూ వాటి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న వార్త మిర్రర్ దినపత్రిక సేవలని మాజీ మంత్రి కొనియాడారు. "వాస్తవాలకు ప్రతిరూపం" అనే నినాదంతో పాఠకులకు ఆదరాభిమానాలతో ముందుకెళ్తున్న వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్త మిర్రర్ దినపత్రిక మహేశ్వరం ప్రతినిధి మోదిని సంతోష్ కుమార్, మహేశ్వరం బిఆర్ఎస్ సినియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య, ఎం అర్ ఒ మహమూద్ అలీ, ఎంపిడిఓ నరసింహ,ఎంపిపి సునీతా అంద్యా నాయక్, మహేశ్వరం శివగంగ టెంపుల్ చేర్మెన్ నిమ్మగూడెం సుధీర్ గౌడ్, మంచే పాండు యాదవ్, కేసి తండా సర్పంచ్ మోతిలాల్, ఎండి తండా సర్పంచ్ రాజు నాయక్, క్రిష్ణా యాదవ్, సంజయ్ దేశముఖ్, బొట్టు శ్రీను,తుమ్మలూర్ సర్పంచ్ మద్ది సురేఖ కరుణాకర్ రెడ్డి, తుక్కుగూడ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ జళ్లల్ల లక్మయ్యా, మల్లేష్ యాదవ్, మునగపాటి నవీన్, ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అల్లదివో..

- 'మూన్ స్నైపర్' ఫోటోలు తీసిన 'నాసా' ఉపగ్రహం
- 'నాసా' ఉపగ్రహం 'లూనార్ రీకానసన్స్ ఆర్బిటర్' ప్రస్తుతం చంద్రుడి కక్ష్యలో పరిభ్రమిస్తూ పరిశోధనలు
- ఓ చిన్న చుక్కగా ఈ ఫొటోల్లో దర్శనమిస్తోన ల్యాండర్
- ఈ మైనస్ ఎలివేషన్ అనేది జాబిలిపై నిమ్న ప్రదేశాన్ని సూచిస్తుంది

## ఫిబ్రవరి 1న ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనున్న కేసీఆర్

- అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్ నుంచి పోటీ చేసి గెలిచిన కేసీఆర్
- సమీప బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌పై 45,000 మెజార్టీతో విజయం
- కామారెడ్డి నుంచి పోటీ చేసి బీజేపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయిన కేసీఆర్



## అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దు

- బీహార్ రాజకీయ పరిణామాల నేపథ్యంలో... పర్యటన రద్దు
- మహబూబ్ నగర్, కరీంనగర్, హైదరాబాద్‌లలో బీజేపీ సమావేశాల రద్దు
- అత్యవసర పనుల కారణంగా అమిత్ షా పర్యటన రద్దయిందన్న కిషన్ రెడ్డి
- ఇండియా కూటమికి గుడ్‌బై చెప్పి బీజేపీ వైపు నితీశ్ కుమార్ అడుగులు



# రాపర్తి స్వాతిక గౌడ్ - క్రీత్య గౌడ్
# అద్భుత కూచిపూడి నాట్య ప్రదర్శన

**కళా సుబ్బారావు కళా వేదికలో నటరాజ్ కూచిపూడి డాన్స్ అకాడమీ నాట్య ప్రదర్శన**









యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : శ్రీ త్యాగరాయ గానసభలో కళా సుబ్బారావు కళా వేదికలో కళా సుబ్బారావు జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని, నటరాజ్ కూచిపూడి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో చిన్నారులు చేసిన కూచిపూడి నాట్య ప్రదర్శన ఆహుతులను కట్టిపడేసింది. స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్- ఉషశ్రీ కుమార్తెలు రాపర్తి స్వాతిక గౌడ్- క్రీత్య గౌడ్ లు తమ అద్భుత కూచిపూడి నాట్య ప్రదర్శనతో అందర్నీ ఆకట్టుకున్నారు. చిన్నారులు అద్భుతమైన కళా ప్రదర్శనతో చూపరులను ఆకట్టుకొని మెప్పించారు. నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులను నిర్వాకులు పాఠశాల ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు, చిన్నారుల తల్లిదండ్రులు అభినందించారు. చిన్నారుల ప్రదర్శన చూసిన స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సాంప్రదాయ ,నృత్యాల్లో పిల్లల్ని ప్రోత్సహించాలన్నారు. భారతీయ సాంప్రదాయాన్ని కాపాడుకునేందుకు, పాశ్చాత్య సంస్కృతికి పిల్లల్ని దూరంగా ఉంచాలన్నారు. భారత సంస్కృతికి అద్దం పట్టేలా పిల్లల్ని పెంచాలని రాపర్తి సురేష్ గౌడ్ అన్నారు.

# వాటా వెనక్కి.. లాభం పైపైకి!



'పట్టుకోవడం గొప్పా.. వదిలేయడం గొప్పా..' పురాణేతిహాసాల్లోనే కాదు, ఆర్థిక పర్వంలోనూ ఇదో అంతుచిక్కని ధర్మసందేహం. కొన్నిసార్లు పట్టుకోవడం కన్నా.. వదిలేయడమే ఉత్తమ నిర్ణయమవుతుంది. '..సబ్జెక్ట్ టు ద మార్కెట్ రిస్క్' అని పదే పదే హెచ్చరిస్తున్నా పట్టుకునే మ్యూచువల్ ఫండ్స్‌పై పట్టు సడలించకుండా వాడుకున్న కొద్దీ లబ్ధి చేకూరుతుంది. రాజ్యం వదులుకొని వనవాసానికి వెళ్లిన పాండవులను అక్షయ పాత్ర ఆదుకున్నట్టు.. మ్యూచువల్ ఫండ్స్ ఇన్వెస్టర్లకు ఎస్‌డబ్ల్యూపీ అండగా నిలుస్తుంది. ఈ సిస్టమేటిక్ విత్‌డ్రాయల్ ప్లాన్‌తో మూలధనాన్ని ముచ్చటగా పెంచుకుంటూనే.. ప్రతి నెలా మీ కోటా నుంచి కోరుకున్నంత వాటాను పెన్షన్‌గా అందుకోవచ్చు. తింటూకూర్చుంటే కొండలైనా కరిగిపోతాయని పెద్దల మాట. వయసులో ఉన్నప్పుడంటే ఆస్తి జోలికి వెళ్లకుండా కష్టం కొద్దీ బతకొచ్చు కానీ, రెక్కలు ముక్కలయ్యాక పరిస్థితేంటి? ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి నెలా ఆదాయం పొందుతూ, మూలధనాన్ని పెంచుకునే ఎస్‌డబ్ల్యూపీ బెస్ట్ ఆప్షన్. సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌కు పూర్తిగా రివర్స్‌లో ఇది పనిచేస్తుంది. లెక్కలు కాస్త చిక్కుగా అనిపించినా, మార్కెట్ కదలికలు మొదట్లో గుబులు పుట్టించినా పక్కా ఆదాయానికి ఎస్‌డబ్ల్యూపీ ఎంపిక సరైనది.

### భావోద్వేగాలకు లోనుకాకుండా..

ఎస్‌ఐపీ ద్వారా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెడతారు. మార్కెట్ పెరిగితే.. ఆగమేఘాల మీద పెట్టుబడిని వెనక్కి తీసుకోవాలని ఆరాటపడతారు. మార్కెట్ కుదేలైతే.. పెట్టిన కష్టమంతా వృథా అయిందని బావురుమంటారు. దీర్ఘకాలిక ప్రయాణంలో ఈ తాత్కాలిక భావోద్వేగాలకు లోనుకావొద్దు. మార్కెట్ పెరిగినా, తగ్గినా మ్యూచువల్ ఫండ్స్ కొనసాగించాలి. పదిహేనేండ్లపాటూ ఎస్‌ఐపీ కొనసాగించిన తర్వాత.. అప్పుడు అందుబాటులో ఉన్న మూలధనం ఆధారంగా ఎస్‌డబ్ల్యూపీని యాక్టివేట్ చేయాలి. నెలకు ఇంత చొప్పున ఎస్‌ఐపీ చేసినట్టుగానే.. ప్రతి నెలా ఫిక్స్‌డ్ శాతం మొత్తం మీ ఖాతాలో పడుతుంది. ఉదాహరణకు మీ మ్యూచువల్ ఫండ్స్‌లో రూ.25 లక్షలు ఉన్నాయనుకోండి. అందులో ఆరు శాతం ఎస్‌డబ్ల్యూపీ పెట్టుకుంటే.. నెలకు రూ.15వేలు మీ ఖాతాలో జమవుతుంది. ఏడాదికి రూ.1.80 లక్షలు మీకు అందుతాయి. అదే సమయంలో 13 శాతం రిటర్న్ చొప్పున లెక్కేసుకున్నా మీ మ్యూచువల్ ఫండ్స్ మొత్తం రూ.26 లక్షల వరకు చేరుకుంటుంది. నెలకు రూ.15వేలు అందుకుంటున్నా మూలధనం పెరగడం గొప్ప విషయమే కదా!

### ప్రతి నెలా ఆదాయం

నెలవారీగా ఎస్‌ఐపీ చేయని వారికి ఎస్‌డబ్ల్యూపీ వర్తించదన్న అనుమానం వద్దు. బ్యాంకులో ఎఫ్‌డీ చేసినట్టుగా మ్యూచువల్ ఫండ్స్‌లో పెద్దమొత్తం ఒకేసారి పెట్టగలిగితే.. ప్రతినెలా ఊహించిన దానికన్నా ఎక్కువ ఆదాయం పొందొచ్చు. ఉదాహరణకు ఒక వ్యక్తి రూ. కోటి మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేశాడని అనుకుందాం. ఆరు శాతం ఎస్‌డబ్ల్యూపీ ఆప్షన్‌ను ఎంచుకున్నాడు. అతనికి నెలకు రూ.50 వేలు ఆదాయం సమకూరుతుంది. అంటే ఏడాదికి రూ.6 లక్షలు. ఈ ఏడాదిలో మార్కెట్ గణనీయంగా పడిపోతే.. ఆ ప్రభావం మూలధనంపై పడుతుంది. మీ ఇన్వెస్ట్‌మెంట్ 20 శాతం వరకు తగ్గొచ్చు. అయినా కంగారుపడాల్సిన పనిలేదు. ఆ మరుసటి బుల్ గట్టిగా పరిగెత్తితే పరిస్థితి సెట్ అయిపోతుంది. బుల్ రంకెలకు, బేర్ దూకుడుకు వెరవకుండా మ్యూచువల్ ఫండ్స్ కొనసాగించగలిగితే%ూ% రూ.కోటి ఇన్వెస్ట్ చేసిన వ్యక్తి నెలకు ఎస్‌డబ్ల్యూపీ ద్వారా రూ.50 వేలు (6 శాతం) తీసుకున్నా%ూ% పదేండ్లు గడిచేసరికి అతని మూలధనం సుమారు రూ.2 కోట్లకు చేరుతుంది. ఏడాదికి రూ.6 లక్షల చొప్పున పదేండ్లలో ఆ వ్యక్తి రూ.60 లక్షలు తీసుకున్నా.. మూలధనం డబుల్ అవుతుండటం గమనించాల్సిన విషయం. ఎప్పుడైతే మూలధనం రెండు కోట్లకు చేరుకుంటుందో.. అప్పుడు ఎస్‌డబ్ల్యూపీ ద్వారా నెలకు రూ.లక్ష (6 శాతం) వస్తుంది. మళ్లీ పదేండ్లలో మూలధనం రమారమి రూ.4 కోట్లకు పడగలెత్తుతుంది. నెలకు రూ.లక్ష చొప్పున ఈ పదేండ్లలో రూ.1.20 కోట్లు అందుకున్నామంటే నమ్మబుద్ధి కాదు. రూ.కోటి పెట్టుబడితోనే ఇవన్నీ సాధ్యం.

### ప్రయత్నించి చూడు..

రూ.కోటి ఇన్వెస్ట్ చేసే స్థాయి లేదనుకుంటే.. రూ.25 లక్షలతో ప్రయత్నించండి. అదీ కాకపోతే రూ.10 లక్షలతో మొదలుపెట్టండి. రిటైర్మెంట్ ఫండ్‌లోంచి సగం మ్యూచువల్‌ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసి%ూ% ఎస్‌డబ్ల్యూపీ ఎంచుకోండి. రూ.10 లక్షలకు నెలకు రూ.5,000 (పదేండ్లకు రూ.6 లక్షలు) మీ ఖాతాలో జమవుతాయి. పదేండ్లలో మీ పది లక్షలు కాస్త ఇరవై లక్షలు అవుతాయి. ఇవే పది లక్షలు బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారే అనుకోండి. నెలకు గరిష్ఠంగా రూ.6,000 వరకు వస్తుంది. పదిహేనేండ్ల తర్వాత కూడా మీ ఫిక్స్‌డ్ డిపాజిట్ మొత్తం రూ.10 లక్షలుగానే ఉంటుంది. అందుకే, పట్టుకోవడం కన్నా.. వదిలేయడం కూడా అదృష్టాన్నిస్తుంది. రిటైర్మెంట్ లైఫ్ సాఫీగా జరగాలంటే ఓ పెద్దమొత్తం మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టి%ూ% దాన్ని కాలానికి వదిలేయండి. ఆ మొత్తం అక్కడున్నంత వరకూ కొంత వాటా వెనక్కి తీసుకుంటూనే.. మూలధనాన్ని కొండంత పెంచుకోవచ్చు.



# ఫ్లిప్‌కార్ట్‌కు బిన్నీ బన్సల్ గుడ్‌బై

న్యూఢిల్లీ, జనవరి 27: ఫ్లిప్‌కార్ట్ బోర్డు నుంచి వైదొలిగారు బిన్నీ బన్సల్. ఈ నెల మొదట్లో ఈ-కామర్స్ స్టార్టప్ ఒప్‌డోర్‌ను ప్రారంభించిన నేపథ్యంలో ఇతర సంస్థల్లో బోర్డులకు రాజీనామా చేస్తున్నారు. సచిన్ బన్సల్‌తో కలిసి బిన్నీ బన్సల్ 2007లో బెంగళూరు కేంద్రంగా ఫ్లిప్‌కార్ట్‌ను ప్రారంభించారు. ఫ్లిప్‌కార్ట్‌ను వాల్‌మార్ట్ హస్తగతం చేసుకున్ననాటి నుంచి ఒక్కొక్కరు సంస్థను వీడుతున్నారు. ఇప్పటికే సచిన్ బన్సల్ తన పదవి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే.



## శతచండి సహిత మహారుద్ర" యాగములో వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక కాలమానిని ఆవిష్కరించిన బ్రహ్మశ్రీ పగిడిమర్రి శ్రీనివాస్ శర్మ

యాదాద్రి వార్తా మిర్రర్ ప్రతినిధి : వనస్థలిపురం సహారా రోడ్డు ఎం, ఇ ,రెడ్డి ఫంక్షన్ హాల్ లో"శత చండి సహిత మహా రుద్రయాగము"కార్యక్రమంలో వార్తా మిర్రర్ తెలుగు దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించిన.! బ్రహ్మశ్రీ పగటిమర్రి శ్రీనివాస్ శర్మ ఈ సందర్భంగా శ్రీనివాస్ శర్మ జి మాట్లాడుతూ వార్త మిర్రర్ దినపత్రిక తెలంగాణలోని దేవాలయాల దర్శనాల సమయాల సూచనలను ఘనంగా నిర్వహించే, పూజల వివరాలను ప్రజలకు పత్రిక ద్వారా అనునిత్యం తెలియపరుస్తూ.! బ్రాహ్మణ సమస్యలను ఆలయాల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియపరుస్తూ.! సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న వార్త మిర్రర్ దినపత్రిక సేవలని కొనియాడారు.! శ్రీనివాస్ శర్మ ఈ కార్యక్రమంలో వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్, నీళ్ల లింగస్వామి గౌడ్, పగిడిమర్రి దక్షిణామూర్తి, సందీప్ శర్మ, పెద్ది నరహరి శర్మ, గొట్టుముక్కల విద్యాసాగర్ శర్మ, శేషచల్ దీక్షిత్ శర్మ, పెద్ది సుధాకర్ శర్మ, మాడుగుల హరీష్ శర్మ, మంచాల మణికంఠ శర్మ, గోనెర్ల శ్యాం ప్రసాద్ శర్మ, పెద్ది ప్రభాకర్ శర్మ పెద్ది వెంకటరమణ శర్మ తదితర బ్రాహ్మణులు వార్తా మిర్రర్ తెలుగు దినపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు




## టూ-ఇన్-వన్ ఎలక్ట్రిక్ వాహనం

న్యూఢిల్లీ, జనవరి 27: వినూత్న వాహనాలను ప్రవేశపెట్టడంలో ఎప్పుడూ ముందుండే ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ హీరో..టూ-ఇన్‌వన్ ఎలక్ట్రిక్ వాహనాన్ని ఆవిష్కరించింది. అవసరాలకు అనుగుణంగా ద్విచక్ర వాహనం, త్రీ వీలర్ విద్యుత్ వాహనాన్ని మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకొచ్చింది హీరోకు చెందిన సర్జ్ స్టార్టప్. ఇటీవల జరిగిన హీరో వరల్డ్ కార్యాక్రమంలో ఈ వాహనాన్ని ప్రదర్శించింది కూడా. సర్జ్ ఎస్32 పేరుతో పిలువబడే ఈ వాహనం అవసరాలకు తగ్గట్టుగా కావాల్సిన విధంగా కేవలం మూడు నిమిషాల్లోనే మార్చుకోవచ్చునని తెలిపింది. వ్యాపార అవసరాలకోసం మూడు చక్రాలుగాను, వ్యక్తిగత అవసరాలకోసం ద్వి చక్ర వాహనంగా మార్చుకునే వీలుంటుంది. ఈ వాహనం రెండు వేరువేరు సామర్థ్యాలతో రూపొందించింది. 11 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన మూడు చక్రాల వాహనం టాప్ స్పీడ్ 50 కిలోమీటర్లు కాగా 500 కిలోల సరుకు బరువును మోసుకెళ్లగలదు. 3 కిలోవాట్ల బ్యాటరీతో తయారు చేసిన ద్విచక్ర వాహనం గరిష్ఠంగా 60 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించనున్నది.



## ఎంఎస్ఎంఈలకు త్వరలో కొత్త పాలసీ

**బాల వికాస ఈవెంట్‌లో మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి**

హైదరాబాద్, జనవరి 27 : సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ)ల కోసం త్వరలో నూతన విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్టు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. ముఖ్యంగా సోషల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు తోడ్పాటునందించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కీసరలోని బాల వికాస క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన బాల వికాస సెంటర్ ఫర్ సోషల్ అండ్ రెస్పాన్సిబుల్ బిజినెస్ (సీఎస్ఆర్‌బీ) వార్షిక ఈవెంట్‌ను, సోషల్ స్టార్టప్ ఎక్స్‌పోను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని చెప్పారు. అట్టడుగు స్థాయిలో సామాజిక మార్పును తీసుకొచ్చేందుకు బాల వికాస లాంటి సంస్థల సహకారం ఎంతో అవసరమని తెలిపారు.

### రాష్ట్రంలో స్మైల్ డిజిటల్ పెట్టుబడులు

కెనడాకు చెందిన స్మైల్ డిజిటల్ హెల్త్ కంపెనీ సీఈవో డంకన్ వెదర్‌స్టన్.. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డీ శ్రీధర్‌బాబును శనివారం సచివాలయంలో కలిశారు. అదేవిధంగా ఎస్ఆర్ఏ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కంపెనీ ప్రతినిధి రాయ్ హుస్సేన్ మంత్రిని కలిశారు. హెల్త్‌కేర్ రంగంలో డాటాకు సంబంధించిన కార్యకలాపాలు నిర్వహించేందుకుగాను రాష్ట్రంలో కంపెనీని ఏర్పాటు చేస్తామని, తద్వారా 500 నుంచి 1,000 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయని మంత్రికి వివరించారు.





## పల్లె ప్రగతి ద్వారా గ్రామాల్లో జరిగిన అభివృద్ధి తరతరాలకు గుర్తుండి పోతుంది

**మహేశ్వరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సర్పంచ్,ఎంపీటీసీలకు**

**మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కితాబు**

**ఐదేళ్లు బాగా పనిచేశారు...**

**ఎన్నికలు నిర్వహించే వరకు పర్సన్ ఇంచార్జ్ లుగా కొనసాగించాలి**

సబితా ఇంద్రారెడ్డి మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే.మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ జనవరి 27 : గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పల్లె ప్రగతి ద్వారా సత్ఫలితాలు సాధించామని,అందుకు ఎంపీటీసీలు,సర్పంచ్లు,పాలకవర్గాల,అధికారుల కృషి ఎంతో అభినందనీయమని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కొనియాడారు.శనివారం మహేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ గారు గ్రామాల అభివృద్ధికి చేపట్టిన పల్లె ప్రగతి ద్వారా సకల సౌకర్యాలు కల్పించబడ్డాయని,స్వచ్ఛ గ్రామాలుగా మారాయన్నారు. నర్సరీలు,క్రీడా ప్రాంగణాలు,వైకుంఠ దామలు,డంపింగ్ యార్డులు, ట్రాలీలు,ట్యాంకర్ లు,క్లస్టర్ కు ఒక రైతు వేదిక,రైతు కల్లాలు మీ హయాంలో ఏర్పాటు చేయటం ఎంతో గొప్ప విషయం అని,చరిత్ర పుటల్లో నిలిచిపోతారని కొనియాడారు.చేపట్టిన పనులకు సంభందించిన బిల్లులు వచ్చేలా కృషి చేస్తానన్నారు.ప్రస్తుత సర్పంచ్ లనే పర్సన్ ఇంచార్జ్ లుగా కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఎంపీపీ సునీత అంధ్యానాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ పాండు,ఎంపీటీసీలు,కో ఆప్షన్ సభ్యులు, సర్పంచ్లు,అధికారులు పాల్గొన్నారు

## ఉద్యమ నేత పట్లనా మీ అక్కసు మాజీ గ్రంధాలయ చేర్మెన్ కప్పాటి పాండు రంగారెడ్డి



మహేశ్వరం వార్త మిర్రర్ జనవరి 27 : రాజకీయ జెఎసి ఛైర్మన్ గా టిఆర్ఎస్ అధ్యక్షుడికి సహచరుడుగా, సమ ఉజ్జీగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి సకలజనులను ఏకం చేసి తెలంగాణ ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకువెళ్ళి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తనదైన ముద్ర వేశిన ఆచార్య కోదండరామ్ పై తమ అక్కసును ప్రదర్శించించడం తెలంగాణ ఉద్యమ నేతలపై ఉన్న చులకన భావనను తెలియజేస్తుంది అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు.కోదండరామ్ గారిని తమ కోటా శాసనమండలి సభ్యునిగా ఆమోదిస్తూ రాష్ట్ర గవర్నర్ తమిళ సై తీసుకున్న నిర్ణయాన్ని పక్షపాత వైకరంటూ కేటీఆర్ నిందించడం ఉద్యమ నాయకులు, ఉద్యమకారుల పట్ల కెసిఆర్,కేటీఅర్ ఉన్న అక్కసును, దాసోజీ శ్రవణ కుమార్ పట్ల వున్న కపట ప్రేమను తెలియజేస్తుంది అన్నారు.టిఆర్ఎస్ పార్టీలో ఉద్యమ సమయంలో కీలకపాత్ర పోషించినా దాసోజీకి అధికారం వున్న తొమ్మిది సంవత్సరాలు గుర్తుకు రాని ఎమ్మెల్సీ ఎన్నికల ముందు ఎందుకు గుర్తుకు వచ్చాడు. అంతకుముందు ఎమ్మెల్సీగా ఎందుకు అవకాశం కల్పించలేక పోయారు. ఉద్యమ ద్రోహులకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన మీరు ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టి వోట్లు పొందడానికి చేసిన డ్రామా అని ప్రజలకు తెలుసునని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యి అధికారం లోకి రాగానే మీ అవినీతి, అసమర్థత, దళారీ పాలనును ఎక్కడ ప్రశ్నిస్తారో అని ఉద్యమ కారులను ఇంటికి పంపే ప్రయత్నం చేసింది నిజము కాదా,పొమ్మనలేక పొగపెట్టిన మాదిరిగా ఉద్యమకారులను ఉద్యమద్రోహులతో కలసి అవమాన పరిచింది మీరుకారా, ఉద్యమ నాయకులకు కనీసగౌరవం లేని పనికిరాని పదవులు ఇచ్చి వారికి ఏదో చేసామని గొప్పలు చెప్పుకుంది మీరుకారా, తెలంగాణ ఉద్యమ సమయంలో చేసిన వాగ్దానలను మరిచి ఉద్యమ ద్రోహులతో కలసి రాష్ట్రాన్ని దివాలా తీయించి తెలంగాణ ప్రజలని, ధగా చేసింది మీరు కారా అని పాండురంగా రెడ్డి ప్రశ్నించారు.

తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్కు సమవుజ్జీగా నిలబడే నాయకుడు తెలంగాణా సాధన కోసం మీతో కలిసి పోరాడిన ప్రొఫెసర్ కోదండరామ్ గారని మీరు గౌరవించలేకపోగా వారిపట్ల ద్వేషభావం కలిగి ఉండడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు.




## గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు సిద్ధం

**పదవీకాలం పొడిగించాలని చేస్తున్న**

**సర్పంచుల డిమాండ్ ను పట్టించుకోని ప్రభుత్వం**

**మా బిల్లు చెల్లించే వరకు ప్రత్యేక అధికారులను**

**గ్రామపంచాయతీలోకి రానివ్వం సర్పంచుల హెచ్చరికలు**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరి 1న సర్పంచుల పదవీకాలం ముగియనుండడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించనుంది.! దీనికి సంబంధించి ఈనెల 29న ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలుస్తుంది మొత్తం 12. 777.గ్రామపంచాయతీలు ఉండగా.! ప్రత్యేక అధికారులుగా తహసిల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ సహాయ ఇంజనీర్లు, ఏ ఈ ఓ లు ,ఎంఈఓ.లు, హెడ్మాస్టర్లు, స్కూల్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లను నూతన తెలంగాణ ప్రభుత్వం నియమించనున్నారు.! రాష్ట్రంలో గ్రామపంచాయతీ. సర్పంచులు అభివృద్ధి కోసం.! చేసిన పనుల్లో అనేక బిల్లులు రావాల్సి ఉంది.! బిల్లులు అందే వరకు సర్పంచుల పదవీకాలం పొడిగించాలని.! రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులు మొర" పెట్టుకుంటున్నారు.! సర్పంచుల డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోవడమే కాకుండా.! ఈనెల 29న ప్రత్యేక అధికారుల ఉత్తర్వులు జారీ చేయడం ఏంటని సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ! గ్రామ అభివృద్ధి కోసం చేతినుండి డబ్బు పెట్టి చేపట్టిన పనుల్లో బిల్లులు రాకపోవడంతో అయోమయంలో ఉన్నారు సర్పంచులు



## శత అవధాని గౌరీభట్ల రఘురామ శర్మను ఘనంగా సన్మానించిన బ్రహ్మశ్రీ పగిడిమర్రి శ్రీనివాస్ శర్మ

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిశత చండి సహిత మహా రుద్ర యాగము కార్యక్రమానికి విచ్చేసిన శత అవధాని గౌరీభట్ల రఘురామ శర్మను బ్రహ్మశ్రీ పగిడిమర్రి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో దక్షిణామూర్తి శర్మ, పగిడిమర్రి సందీప్ శర్మ, పెద్ది నరహరి శర్మ, గొట్టుముక్కల విద్యాసాగర్ శర్మ, శేషాచ ల్ దీక్షిత్, పెద్ది సుధాకర్ శర్మ, మాడుగుల హరీష్ శర్మ, మంచాల మణికంఠ శర్మ, గోనెర్ల శ్యాం ప్రసాద్ శర్మ ,పెద్ది ప్రభాకర్ శర్మ, పెద్ది వెంకట రమణ శర్మ, తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు



## అయోధ్య నుంచి వచ్చిన రామ భక్తులకు ఘన స్వాగతం

వార్త మిర్రర్ కథలాపూర్ ప్రతినిధి జనవరి 27

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం దూంపేట గ్రామానికి చెందిన దొప్పల రమేష్, బొమ్మెన పరమేష్ (మద్దుట్ల), సుద్దాల పవన్ మరియు భాశెట్టి శివకుమార్ లు ఆర్ధమండల (21) రోజుల పాటు కఠిన దీక్ష (బిక్ష చేయకుండా) "శ్రీ రామదీక్ష" స్వీకరించి వారి గ్రామస్తులు చేయితో వొలిచిన వడ్ల చే చేసిన అక్షింతలు అయోధ్య శ్రీరాముల వారి ప్రాణప్రతిష్ట సందర్భంగా అట్టి కార్యక్రమంలో స్వామి వారికి సమర్పించు కోవడం జరిగింది. అయోధ్య భవ్య మందిరం లో కొలువైన రాం లాల దివ్య దర్శనం అనంతరం అయోధ్య రామయ్య ప్రసాదంగా క్వింటాలు వరకు స్వామి వారి ఓడి బియ్యం స్వీకరించి తెలంగాణ లో రామభక్తులకు వాటిని వితరణ చేయడానికి పూనుకున్నారు. అందులో భాగంగా ఈరోజు జగిత్యాల పట్టణంలో విద్యానగర్ శ్రీరామ ఆలయం లో అయోధ్య రామ భక్తులకు ఆలయ కమిటీ మరియు సంఘ పరివార్ ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులందరికీ అయోధ్య రామయ్య ఓడి బియ్యం ప్రసాదం గా అందించడం జరిగింది. ఇందులో ఆలయ అర్చకులు రంజిత్ కుమార్, ఆర్ ఎస్ ఎస్ ప్రముఖులు డా ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రావు, శ్రీహరి, ఆరె రాజన్న, గుండెటి రాజు, విశ్వ హిందు పరిషత్ జిల్లా అధ్యక్షుడు పద్మాకర్, వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు ఆకుతోట రమణారెడ్డి, అరవ లక్ష్మి, విశ్వబ్రాహ్మణ అద్యక్షుడు గుగ్గిల్ల శ్రీనివాస్, మహేంద్ర సంఘం మాజీ అధ్యక్షులు చింతల గంగాధర్, జవ్వాజ శంకర్, రమణా చారి, గజేందర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## కిష్టంపేట గ్రామపంచాయతీ లో జెండా ఆవిష్కరించిన సర్పంచ్ జన స్వరూప గోపి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 27 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రాయికల్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో నీ వాడవాడలా త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ జానా స్వరూప గోపి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతలపల్లి రాజేశ్వర్ రెడ్డి, వార్డ్ మెంబర్లు, కో ఆప్షన్ మెంబర్లు, కార్యదర్శి వేణుగోపాల్, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి ఉపాధ్యాయురాళ్లు, ఆయాలు, పాత్రికేయులు తిరుమల శంకర్, గ్రామ ప్రజలు యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామంలో, పాఠశాలలో ఆటల పోటీలు నిర్వహించగా గెలుపొందిన టీమ్ ల కు బహుమతులు అందజేశారు. అనంతరం బాలబాలికలు చే సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం రాజేందర్, సర్పంచ్ జానా స్వరూప గోపి, ఉప సర్పంచ్ చింతలపల్లి రాజేశ్వర్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ చాంద్ పాషా, ఉపాధ్యాయులు తిరుమల రావు, ఏ రాజమల్లయ్య, భోగ మల్లేశం, బి రాజా సాగర్, ఎం ప్రవీణ్ రావు, టి శ్రీనివాస్ పాత్రికేయులు తిరుమల శంకర్ గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## కాపు రైతు సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 27

75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రాయికల్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో కాపు రైతు సేవా సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గం సభ్యులు కచ్చకాయల జనార్ధన్, చింతలపల్లి రాజేశ్వర్ రెడ్డి, పూదరి లచ్చన్న, మిరుప విత్తుల రాజారెడ్డి, తంగేళ్ల లచ్చన్న మరియు సభ్యులు పాత్రికేయులు తిరుమల శంకర్, కుల పెద్దలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా వ్యాసరచన పోటీలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 27

రాయికల్ మండలంలోని ఇటిక్యాల ప్రభుత్వ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాలికలకు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది.ఇందులో గెలుపొందిన వారికి గణతంత్ర దినోత్సవము రోజున ప్రథమ,ద్వితీయ, బహుమతులు భగవత్ గీత పుస్తకలు,అవార్డులను లయన్స్ అధ్యక్షులు, సభ్యులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లయన్ అధ్యక్షులు కొమ్ముల ఆది రెడ్డి మాట్లాడుతూ ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారు. అంతేకాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు.పుట్టిన తరువాత అనేక ఆంక్షలు విధిస్తున్నారు. వాటిని నిర్మూలించి ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టిసారించే దిశగా భారత ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్' పేరుతో ఒక కార్యక్రమం రూపొందించింది. అందులో భాగంగా 2008లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంతో జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు కనపర్తి శ్రీనివాస్, మండలోజీ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్, వార్డు మెంబెర్స్ ప్రధాన ఉపాధ్యాయులు సదా శివమ్ ఉపాధ్యాయులు మహేశ్వర్ శర్మ, రమేష్ విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## లితెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న బిజెపి టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్

మిర్యాలగూడ ,జనవరి:- 27 (వార్త మిర్రర్ ) బిజెపి టిఆర్ఎస్ పార్టీలో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాయని వారి మోసాలను ప్రజలకు వివరించాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ విమర్శించారు. శనివారం నల్గొండలో జరిగిన భువనగిరి ,నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర విభజన హామీలను అమలు చేయడంలో బిజెపి ప్రభుత్వం వివక్షత చూపుతుందని ఆయన విమర్శించారు. పదేళ్ల కాలంలో హామీల సాధనకై ఏనాడు పోరాడని మాట్లాడని కెసిఆర్ ఈరోజు తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టిన తర్వాత మళ్లీ విభజన హామీల సాధన కోసం పోరాడుతామని తెలంగాణ ప్రజలను మరోసారి సెంటిమెంట్తో మోసం చేయాలని చూస్తున్నారని ఆయన అన్నారు .తెలంగాణ ప్రజలు నమ్మి రెండుసార్లు కేసీఆర్ కు అధికారం అప్పగిస్తే అవినీతి అక్రమాలకు పాల్పడి తన తప్పులను తప్పుచుకునేందుకు బిజెపి పార్టీతో అంట కాగి తెలంగాణ ప్రజలకు ద్రోహం చేశారని ఆయన విమర్శించారు .ఈ రెండు పార్టీలు తోడుదొంగలుగా మారాయని ఒకరికొకరు అంతర్గత సహకారాలు అందించుకుంటూ బయటికి మాత్రం శత్రుత్వం ఉన్నట్టుగా నటిస్తున్నారని ఆయన అన్నారు తెలంగాణ జన సమితి కార్యకర్తలు ఇంటింటా తిరిగి ఉద్యమ అమరుల ఆకాంక్షలు విభజన హామీల సాధనకై ప్రచారం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఫిబ్రవరి మొదటి వారంలో నల్గొండలో మరియు భువనగిరిలలో విభజన హామీల అమలు కేంద్ర ప్రభుత్వ వివక్షత పై సదస్సులు నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు ఈ సదస్సుకు తెలంగాణ సకల జన సేనాని ఎమ్మెల్సీ ఆచార్య కోదండరాం తో పాటు తెలంగాణ ఉద్యమ నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు ఈ సమావేశమునకు నల్లగొండ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో పల్లె వినయ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ ప్రధాన కార్యదర్శి దొంతి రెడ్డి శ్రీనివాసరెడ్డి బోనగిరి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దేశపాక శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ కిరణ్ కుమార్ సహకార దర్శి ఎర్ర వీరన్న వెంకట్ రెడ్డి విద్యార్థి జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధీరావత్ వీరానాయక్,ప్రశాంత్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కోఆర్డినేటర్ సత్యం నాయకులు పులి పాపన్న బత్తులకూరి గోపి గౌడ్ దప్పు గోపి నగరగంటి నరేందర్ మహిళా జన సమితి నాయకులు లక్ష్మి,అనిత, క్రాంతి పాపిరెడ్డి,కట్ట సైదులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ తహసీల్దార్ కు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనసన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 27

గణతంత్ర దినోత్సవ ఉత్సవ వేడుకల్లో జగిత్యాల అవార్డుల ప్రధానోత్సవంలో కలెక్టర్ యాస్మిన్ భాషా చేతుల మీదుగా ఉత్తమ తహసిల్దార్ అవార్డు ప్రశంసా పత్రం అందుకున్న రాయికల్ తహసిల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం కు శనివారం లయన్స్ క్లబ్ సభ్యులు మెమొంటో,శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మీ అందరి అభిమానం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని మీ అందరి సహకారం వాళ్లే నాకు ఉత్తమ తహసిల్దార్ అవార్డు ప్రశంసా పత్రం వచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొమ్ముల ఆది రెడ్డి, జెడ్ సి కాటిపల్లి రామిరెడ్డి,కోశాధికారి గంట్యాల ప్రవీణ్, లయన్స్ సభ్యులు మచ్చ శేఖర్ కడకుంట్ల నరేష్ బొమ్మకంటి నవీన్, కొత్తపెల్లి రంజిత్ కుమార్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పాఠశాల కు కంప్యూటర్ అందజేత

వార్త మిర్రర్ రాయికల్ అభివృద్ధి జనవరి 27

రాయికల్ మండలం ఇటిక్యాల ఉన్నతపాఠశాల కు గ్రామానికి చెందిన సాయప్ప చారిటబుల్ ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ హిమవంతరావు విరాళంగా ఇచ్చిన కంప్యూటర్ ను మాజీ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ శనివారం ప్రధానోపాధ్యాయులు శ్రీ యస్.సదాశివ్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో కొల్లూరు వేణు, చంద్రకంటి రవీందర్ పాఠశాల ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ ఎద్దండి రమేష్ శాంతకుమారి, జియావోద్దీన్, పి.హన్మాంతరావు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.



## క్రీడలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు

### డివైయఫ్ఐ,యస్ యఫ్ ఐ

చిట్యాల వార్తా మిర్రర్:యువతీ,యువకులు, విద్యార్థులు విద్యలోనే కాకుండా ఆట పాటలతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి అన్నారు.చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా డివైయఫ్ఐ, యస్ యఫ్ ఐ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో జరిపిన క్రీడలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల యువత లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యం ను వెలికి తీసి తగిన ప్రోత్సాహం అందించాలని డిమాండ్ చేశారు.డివైయఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు స్వస్తి పలికి వివిధ రకాల క్రీడల్లో రాణించాలని కోరారు.సంక్రాంతి పండుగ సందర్భంగా ఆనవాయితీగా నిర్వహించే క్రీడలకు సహకరించిన గ్రామ దాతలకు ధన్యవాదములు తెలిపారు.అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు అరూరి శ్రీను, నెలికంటి నర్సింహా, యం పి టి సి మెంబర్ దేశబోయిన స్వరూప, నర్సింహా, పంది నరేష్, నాతి వెంకట్రామయ్య,సాయి, విజయ్ కుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ కాంగ్రెస్ నాయకులు దివాంగత తిరునగరు గంగాధర్ కు ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ ,జనవరి:- 27 (వార్త మిర్రర్ )మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దివాంగత తిరునగరు గంగాధర్ నాలుగో వర్ధంతిని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్ , ఇతర నాయకులతో కలిసి రౌండు వద్ద ఉన్న గంగాధర్ స్తూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ తిరునగరు గంగాధర్ క్రమశిక్షణతో మిలటరీ పనిచేసి రిటైర్డ్ వరకు కొనసాగి కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం కమిట్మెంట్ తోటి చాలా క్రమశిక్షణ నాయకుడిగా పార్టీ బలోపేతం కోసం కృషి చేశారు.కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి రావటమే ఆయన ఆశయం కనుక రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి తీసుకువస్తానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వినాయకత్ ఖాన్ , పైడిమర్రి నరసింహారావు,మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు , పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు పొదిల వెంకన్న , ఎంపీటీసీలు వంకాయలపాటి చలపతిరావు , ఇజ్రాయిల్ ,డిసిసిబి మాజీ డైరెక్టర్ సజ్జల రవీందర్ రెడ్డి ,ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ మెరుగు శ్రీనివాస్ ,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ ఇమ్రాన్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల బక్కా రెడ్డి,ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు జానపాటి రవి ,పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నీరుకంటి నారాయణ , ఐ ఎన్ టి సి పట్టణ అధ్యక్షులు చాంద్ పాషా ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలేమియ్య గారు , జెల్లా వెంకటేశ్వర్లు , బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలగానే వెంకటేష్ గౌడ్ , ఓబీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కోట శ్రీనివాస్ , ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కుక్కల సురేష్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మసనం శ్రీను

చౌటుప్పల్, వార్త మిర్రర్ :చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల కళాశాల వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని మసనం శ్రీను కలసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు, చౌటుప్పల్ మొట్టమొదటి సర్పంచ్ అయినటువంటి మసనం లక్ష్మయ్య జ్ఞాపకార్థంగా మోడల్ స్కూల్లో చదువుతున్న పిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు చేశారు, మునుముందు వారి తాత పేరుతో మరి కొన్ని సేవలు చేస్తానని తెలియజేశారు.,



## నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళుటలో సూర్య దిన పత్రిక కృషి అభినందనీయం

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### సూర్య దినపత్రిక క్యాలెండర్ ను

### ఆవిష్కరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్, వార్త మిర్రర్ :

నిజాలను నిర్భయంగా వెలికి తీసేది సూర్య దినపత్రిక అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సూర్య దినపత్రిక నూతన సంవత్సర 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించగా. చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సూర్య దినపత్రిక డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వానికి అధికారులకు మధ్య వారధిగా బలహీనవర్గాలకు అండగా నిత్యం ప్రజల పరిష్కారం కోసం నిజాలను నిర్భయంగా వెలికి తీయడంలో సూర్య దినపత్రిక అండగా నిలిచిందన్నారు. ప్రజా సమస్యల కోసం పాటుపడుతూ అధికారులతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళుటంలో సూర్య దినపత్రిక పాత్రికేయులు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, చౌటుప్పల్ సూర్య దినపత్రిక పాత్రికేయులు ఎర్రసాని సతీష్ యాదవ్, చౌటుప్పల్ మండల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నరసింహ గౌడ్, కౌన్సిలర్లు కొయ్యడ సైదులు గౌడ్, సందగళ్ళ సతీష్ గౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, కామిశెట్టి శైలజ భాస్కర్, డిసిసిబి మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్, నాయకులు పబ్బు రాజు గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, తొర్పునూరి రవి గౌడ్, చింతల సాయిలు, గోశిక వినయ్, మలిగే మల్లేష్, బొంగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం ఇన్చార్జిగా ఐటిపాముల విజయ్ కుమార్ నియామకం



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిజాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ తెలంగాణ పార్టీ అధ్యక్షులు తిరందాసు వేణుగోపాల్ సూచన మేరకు మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం ఇన్చార్జిగా ఐటిపాముల విజయ్ కుమార్ కు నియామక ఉత్తర్వులను అందజేశారు.! నేటి నుండి పార్లమెంటు పరిధిలో పార్టీని బలోపేతం చేయాలని జాతీయ అధ్యక్షుడు అన్వారి మల్లికార్జున్ జాతీయ ప్రధాన కార్యదర్శి నీలూరి రిషి లింగప్ప రాష్ట్ర అధ్యక్షులు తిరందాసు వేణుగోపాల్ ఆదేశాల ప్రకారం పనిచేయాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు అందజేశారు.! ఐటి పాముల విజయ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మల్కాజ్గిరి పార్లమెంటు ఇన్చార్జిగా నియమించిన జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ జాతీయ అధ్యక్షులు అన్సారి మల్లికార్జున్ జాతీయ ప్రధాన కార్యదర్శి నీలూరి రిషి లింగప్ప రాష్ట్ర అధ్యక్షులు తిరందాసు వేణుగోపాల్ గార్లకు ధన్యవాదాలు తెలిపారు జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ బలోపేతానికి నా శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జి ఐటిపాముల విజయ్ కుమార్



## రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి?సాంబరాజు కుమార్

### తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

### జిల్లా ప్రధాన కార్యదర్శిగా గాండ్ల

### అశోక్ బీబీనగర్ మండల ఇంచార్జ్ గా జి.శేఖర్ నియామకం

బీబీనగర్, వార్త మిర్రర్ :యాదాద్రి-భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రాఘవపురం గ్రామంలో కమ్యూనిటీ భవనంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు జూపల్లి నగేష్ జిల్లా యూత్ అధ్యక్షులు గొట్టికొప్పుల నవీన్,జిల్లా అధ్యక్షురాలు బండిరాల సుశీల ,బీబీనగర్ మండల యూత్ అధ్యక్షులు అంబటి పరుశురాం అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, సౌత్ జోన్ కన్వీనర్ గొలనుకొండ బాస్కర్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాండ్ల బాల్ రాజ్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొమ్మరాజు కృష్ణ ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలనే ఉద్దేశ్యంతో ఏర్పడి అనేక పోరాటాలు చేసిన ఏకైక సంఘం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి అని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రజక కులస్తులందరు ఏకతాటిపైకి వచ్చి ఎస్సీ అంశంపై పోరాటం చేయవలసిన అవసరం ఉందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎస్సీ రిజర్వేషన్ అంశంపై అసెంబ్లీలో మాట్లాడటం జరిగింది కావున వారు ఇప్పుడు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు. జిల్లా అధ్యక్షులు జూపల్లి నగేష్ మాట్లాడుతూ మండల, నియోజకవర్గ స్థాయిలో పూర్తి స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి జిల్లాలోని రజక కులస్తులను ఏకతాటిపైకి తీసుకొచ్చి వారి సమస్యలను పరిష్కరదిశగా కృషి చేస్తూ వారికి అందుబాటులో ఉంటానన్నారు.నూతన నియామకంలో బాగంగా బీబీనగర్ మండలం మహాదేవ్ పూర్ గ్రామానికి చెందిన గాండ్ల అశోక్ ను యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, బీబీనగర్ గ్రామానికి చెందిన గొలనుకొండ శేఖర్ ను బీబీనగర్ మండల ఇంచార్జ్ గా నియమిస్తూ వారికి నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు జూపల్లి నగేష్ అందజేశారు. ఈసందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అప్పజెప్పిన భాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తామని అన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి జూపల్లి నర్సిములు, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి అంజయ్య, మరిపల్లి శ్రీను ,జిల్లా నాయకులు పాండురాజు నర్సిములు,రాఘవపూరం గ్రామ అధ్యక్షులు అంబటి చంద్రయ్య ,ఉపాధ్యక్షులు గొలనుకొండ పాండు , గొలనుకొండ కరుణాకర్ ,గొలనుకొండ శ్రీహరి,జి.విష్ణు, జి.హన్మంతు ,జి.ప్రసాద్, అంబటి నర్సింహ, ఎ.గణేష్, చింతల స్వామి, ఎ.రాజు ,ఎ.మహేష్, జి.కిషన్, జి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు



## నూతన ఎస్ఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన మహేందర్

వలిగొండ వార్త మిర్రర్ జనవరి 27యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల నూతన ఎస్ఐ గా డి మహేందర్ శనివారం పదవి బాధ్యతలుస్వీకరించారు.ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లారు.ఈ సందర్భంగా నూతన ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించబోమని అన్నారు.ముఖ్యంగా యువత చేడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సుంచించారు.అలాగే ప్రజలు ఎటువంటి ఫిర్యాదులు చేయడానికైనా నేరుగా పోలీస్టేషన్ కి వచ్చి పిర్యాదు చేయాలని కోరారు.మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని ప్రజలు సహకరించాలని కోరారు.



## నాగారంలో ఘనంగా చెకుముకి సైన్స్ సంబరాలు

నాగారం,వార్త మిర్రర్,జనవరి27:విద్యార్థుల్లో శాస్త్రీయత దృక్పథాన్ని పెంపొందించేందుకే చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ తెలిపారు.జనవిజ్ఞాన వేదిక కీసర మండల కమిటీల ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్ సంబరాలను శనివారం నాగారం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతిరెడ్డి మండల స్థాయి ప్రశ్నాపత్రాలను విడుదల చెశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీసర మండల స్థాయి చెకుముకి సైన్ సంబరాలను నాగారం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని,పరీక్ష రాస్తున్న విద్యార్థిని విద్యార్థులందరూ భవిష్యత్తులో సైన్స్ రంగాల్లో ఉన్నత స్థితికి చేరాలని,దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకోవాలంటే, వివిధరకాల పోటీపరీక్షలలో పాల్గొనాలని సూచించారు.లక్ష్యాన్ని సాధించేంతవరకు ఆపకుండా ప్రయత్నాలను చేస్తూనే ఉండాలంటూ అన్నారు.జనవిజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక గత 35 సంవత్సరాలుగా పాఠశాల స్థాయి విద్యార్థిని విద్యార్థులకు చెకుముకి సైన్ సంబరాలు నిర్వహిస్తున్నామని,విద్యార్థి తను స్వతహాగా ప్రతి విషయాన్ని పరిశీలించి విషయాలపై అవగాహన పెంచుకునే విధంగా సైన్స్ ప్రయోగాలు నిత్యజీవితంలో మన చుట్టూ దొరికే వస్తువులతో చేస్తూ సైన్స్ ఎలా నేర్చుకోవచ్చు తెలియజేస్తుందని వారన్నారు.జన విజ్ఞాన వేదిక కీసర మండలం ప్రధాన కార్యదర్శి పటేల్ నరసింహులు మాట్లాడుతూ మండల స్థాయి చెకుముకి సైన్ సంబరాలలో కీసర పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్, తెలుగు మీడియంలో కీసర, రాంపల్లి,నాగారం పాఠశాల విద్యార్థులు మండలం స్థాయి పరీక్షల్లో ప్రతిభ చూపి జిల్లా స్థాయి పరీక్షలకు ఎంపికయ్యారు.ప్రవేట్ పాఠశాల నుండి పుడమి నైబర్ హుడ్,నాగారం సెరినిటీ హై స్కూల్, సెంట్ జోసెఫ్ పార్సల్ విద్యార్థులుజిల్లాస్థాయి చెకుముకి ఎంపికయ్యారు.ఫిబ్రవరి 4వ తేదీన చింతల్ సూర్య నగర్ కుత్బుల్లాపూర్ లో యూనిక్ హై స్కూల్ జిల్లాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో పాల్గొంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు శ్రీనివాస్ యాదవ్,శ్యాం కుమార్,వివిధ పాఠశాల నుంచి విచ్చేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## రాయికల్ మండలంలో బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 27

రాయికల్ మండలం కిష్టంపెట్ గ్రామానికి చెందిన మంగలారపు చిన్న మల్లయ్య ప్రమాద వశాత్తూ గాయపడగా వారిని పరామర్శించి, అనంతరం బిఆర్ఎస్ కార్యకర్త సల్ల రాజ గౌడ్ అనారోగ్యం తో ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.వారి వెంట సర్పంచ్ జాన స్వరూప గోపి,ఎంపీటీసీ జాన సారిక గంగాధర్, ఏఎంసి మాజీ డైరెక్టర్ తిరుపతి గౌడ్, ,గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు భూమయ్య,సత్తయ్య,గంగ నర్సయ్య,శేకర్, కిష్టయ్యా,రాము, తదితరులు ఉన్నారు. ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్.ం ాయికల్ ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ గుర్రాల వేణు అన్న గుర్రాల ప్రసాద్ ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల శాసన సభ్యులు డా సంజయ్ కుమార్.వెంట మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు ,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,కౌన్సిలర్ లు కాంతారావు,శ్రీదర్ రెడ్డి,సాయి,యూత్ నాయకులు ఎలిగేటి అనిల్,హుస్సేన్,ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసరి రవి,ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ ,తదితరులు ఉన్నారు.

# శంకర్‌పల్లి మండల ఉపాధ్యాయ సంఘం ఎస్ టియు, టియుటిఎఫ్ క్యాలెండర్ లను ఆవిష్కరించిన టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

శంకర్‌పల్లి: జనవరి 27: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి మండల కేంద్రంలో శనివారం ఆదర్శ పాఠశాల ఆవరణలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం, తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2024 క్యాలెండర్ లను టీపీసీసీ జనరల్ సెక్రెటరీ, చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జ్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. సంఘం యొక్క క్యాలెండర్ ను మండల సొసైటీ డైరెక్టర్ కాడిగారి రాజశేఖర్ రెడ్డి దాతగా చేయుతను అందించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్ ని నియమించాలని, ఉపాధ్యాయ బదిలీలను వెంటనే చేపట్టాలని, పెండింగ్లో ఉన్న డిఏ లను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన డి.ఏలను ప్రకటించాలని స్పౌస్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, ఎస్ జిటి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును కల్పించాలని, పండిత, పిఈటి లకు ప్రమోషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అందుకుగాను ఎలుగంటి మధుసూదన్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎండి. తాహెర్ అలీ, టియుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునందన్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు సుదర్శన్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి మునీర్ పాష, నారాయణ, దేవేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, రఫీక, శ్రీనివాసరాజు, మోహన్ రెడ్డి, జగదీష్, వరప్రసాద్, రాము శర్మ,



మొగులయ్య, రాజు, కవిత, కాంచన లక్ష్మీ, ధనలక్ష్మి, ఉమామహేశ్వర్, మధుర స్వప్న, జ్యోతిర్మయి, గిరిజా రెడ్డి, విజయలక్ష్మి, పల్లవి, సరిత, వీణ, ప్రీతి, జామున, శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, మండల అధ్యక్షులు జి. నాగేష్, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శ్రీనివాస్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు వనజ రెడ్డి, జిల్లా కౌన్సిలర్ జయసింహారెడ్డి, సిహెచ్ యాదయ్య, శ్రీనివాస్, మండల ఆర్థిక కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షులు గోపాల్, కార్యదర్శి ఎస్.కె రియాజుద్దీన్, మహిళా కార్యదర్శి సదాలక్ష్మి, కవిత, రాజేశ్వరి, జ్యోతి, నౌశీన్ సుల్తానా, కౌసర్, జ్యోతి, లలిత, సుకన్య, ఝాన్సీ, కృష్ణవేణి, బాల తెరిసా,పద్మ, సరిత, మనీలా, ప్రణీత, సుగుణ, అనిత, సంతోష, కవిత మరియు ప్రశాంత్ రెడ్డి ఏఎంసి డైరెక్టర్, ఖా జా, దాసు, సత్తయ్య పాల్గొన్నారు.



## మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ని కలసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

ఎల్బీనగర్ ,27 జనవరి

నల్గొండ జిల్లా ,నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం ఏపూరి గ్రామానికి చెందిన సీనియర్ యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పాలెం రాజు ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి ,సినీ ఆటో గ్రాఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తమ గ్రామంలో ఉన్న సమస్యలతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న ప్రధాన సమస్యలను, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు సమన్యాయం కల్పించాలని పాలెం రాజు మంత్రి వెంకటరెడ్డిని కోరారు. గత పది సంవత్సరాలుగాజిల్లాలో అధికార టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులతోజరిగినఅనేక సంఘటన గుర్తు చేస్తూ నిజమైన కార్యకర్తలను గుర్తించివిడుదల వారీగాసమన్యాయం జరిగే విధంగా జిల్లా ఎమ్మెల్యేలతోసమన్వయం చేసి న్యాయం చేయాలని మంత్రి వెంకట్ రెడ్డిని కోరారు. త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికలతో పాటు స్థానిక సంస్థాగత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసంమంత్రులు ఎమ్మెల్యేల సహకారంతో శక్తివంచన లేకుండా కష్టపడి పని చేస్తామని పాలెం రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాలెం నరేష్ ,గోపగోని సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## దాతల సేవలు అభినందనీయం టీచర్స్ కాలనీ ప్రెసిడెంట్ రామచంద్రయ్య

శంకర్ పల్లి: జనవరి 27: (వార్త మిర్రర్ న్యూస్): దాతల సేవలు అభినందనీయమని ప్రెసిడెంట్ రామచంద్రయ్య అన్నారు. శనివారం శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో టీచర్స్ కాలనీకి కే కృష్ణారెడ్డి తన వంతు సహాయంగా దాతగా ముందుకు వచ్చి.. నీటి బోరును వేయించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు.అలాంటి వారి సేవ కార్యక్రమాలను కాలనీవాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రమౌళి, అశోక్ కుమార్, సంధ్యారావు జనరల్ సెక్రెటరీ,దాసు ట్రెజరర్, అనంతరెడ్డి, రాజ్ సింగ్ శ్రీనివాస్జాయింట్ సెక్రెటరీ విట్టల్ ఉపాధ్యక్షురాలు వెంకటేష్ , బి సంజీవయ్య, పాల్గొన్నారు




## మల్కాజ్గిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో గుర్తు తెలియని వాహనాలు వాహనానికి సంబంధించిన పత్రాలు తీసుకువచ్చి వాహనాలు తీసుకెళ్లండి: ట్రాఫిక్ సిఐ కే.శివ శంకర్

వార్త మిర్రర్, మల్కాజ్‌గిరి:రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో గుర్తు తెలియని (80) ద్విచక్ర వాహనాలు ఉన్నాయని మల్కాజిగిరి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే.శివ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మల్కాజ్గిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ సందర్భాలలో పట్టుబడిన 80 ద్విచక్ర వాహనాలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ఉన్నాయని పేర్కొన్నారు. వాహనానికి సంబంధించిన యజమానులు వాహనం యొక్క పత్రాలతో పోలీస్ స్టేషన్ కు వచ్చి తమ వాహనాలను తీసుకువెళ్లాలని సూచించారు. వాహనదారులకు ఏమైనా సందేహాలు ఉంటే, ఇతర వివరాలకు 8712662463 నెంబర్ ని సంప్రదించాలని కోరారు.



## కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలి

### రంగారెడ్డి జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్ జ్యోతి భీమ్ భరత్

శంకర్‌పల్లి: జనవరి 27: (వార్త మిర్రర్ న్యూస్): రానున్న ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్ జ్యోతి బీమ్ భరత్ అన్నారు. శనివారం శంకర్‌పల్లి మండల పార్టీ వైస్ ప్రెసిడెంట్ నసిరుద్దీన్ జ్యోతిని మర్యాదపూర్వకంగా కలిశారు. జ్యోతికి జిల్లా పదవి వచ్చినందుకుగాను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. బద్రి నర్సింలు గౌడ్ ఉన్నారు.



## సేవాభారత్ సంస్థ అందించిన ఫ్రిజ్ ను ప్రారంభించిన సర్పంచ్

వలిగొండ వార్త మిర్రర్ జనవరి 27యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో అమ్మానాన్న ఆశ్రమం గట్టు శ్రావణి శంకర్ చైర్మన్,సేవాభారత్ సంస్థ హైదరాబాద్ సౌజన్యంతో ఇచ్చినటువంటి ఫ్రిజ్ 1,బాదంపాలు 47 కేసులు,గ్రామ సర్పంచ్ జక్కా వెంకట్ రెడ్డి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు వేముల హరికృష్ణ, ప్రధానోపాధ్యాయులు కొలను శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం,గ్రామ పెద్దలు ఇంద్రారెడ్డి,వాకిటి రాంరెడ్డి,వేముల అమరేందర్,గణపతి రెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు,సంస్థ వారు చేస్తున్న సేవకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ సలహాదారు కమిటీ మెంబర్ గా బీర్ల సురేష్ యాదవ్



శంకర్‌పల్లి: జనవరి 27: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు బీర్ల సురేష్ యాదవ్ కు పార్టీ మరో పదవి కట్టబెట్టింది. శంకర్‌పల్లి స్టేషన్ కమిటీ మెంబర్ గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ శంకర్‌పల్లి స్టేషన్ సలహాదారు కమిటీ మెంబర్ గా సికింద్రాబాద్ డివిజన్ కింద ఉంటుందన్నారు. ఈ పదవి రెండు సంవత్సరాల కాలం ఉంటుందని, తనపై నమ్మకం ఉంచి స్టేషన్స్ సలహాదారు కమిటీ మెంబర్ గా నియమించినందుకు బిజెపి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్,డబ్ల్యు,యు లో చేరికల్ని స్వాగతిద్దాం

### జెండా ఆవిష్కరణ, బహిరంగ సభ ను విజయవంతం చేద్దాం

### (ఐ,ఎన్,టి,యు,సి) నేత నీతి కార్ శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిదిల్ సుఖ్ నగర్ డిపో లో 29:01:2024 మధ్యాహ్నం 3 గంటలకు (ఈ,యు) (టీఎంయూ) (ఎన్ ఎం యు) ఇతర యూనియన్లకు రాజీనామా చేసి వందలాదిమంది ఎస్ డబ్ల్యు యు/ఐ,ఎన్,టి యు,సి లో చేరుతున్న సందర్భంగా అనంతరం బహిరంగ సభ మరియు డిపో నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతున్నది సాయంత్రం ఐదు గంటలకు హైదరాబాద్ రీజినల్ జనరల్ బాడీ సమావేశం ఉన్నది హైదరాబాద్ రిజినల్ నూతన కమిటీని ఎన్నుకోబడును హైదరాబాద్ రీజియన్ లోని రాష్ట్ర రీజినల్ జోనల్ కమిటీ ఇలా సభ్యులు మరియు డిపో ప్రతి డిపో నుండి డిపో అధ్యక్ష కార్యదర్శులు తోపాటు గ్యారేజీ కార్యదర్శితో పాటు మహిళా ప్రతినిధులు ముఖ్య కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని తెలిపారు నేతికార్ శ్రీనివాస్



## అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్ ,వార్త మిర్రర్:

నారాయణపూర్ మండలంచిమిర్యాల ,కోతుల పురం గ్రామంలో నూతన సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం అభివృద్దే ధ్యేయం అని నియోజకవర్గం రాష్ట్రంలోనే అభివృద్ధి పథంలో మొట్టమొదటిదిగా నిలబెడతానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో చిమిర్యాల గ్రామ సర్పంచ్ దోనూరు జయపాల్ రెడ్డి, కోతుల పురం సర్పంచ్ పొట్ట సత్యం గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కొర్రోని తండా లో 20 లక్షలఅభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

కొండ మల్లేపల్లి జనవరి 27 వార్త మిర్రర్ తెలంగాణలో కొలువు దీరిన కొత్త ప్రభుత్వం రాజ్యాంగ ఆశయాలు, లక్ష్యాలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉంటుందని,అధికారం చేపట్టిన మొదటి రోజు నుంచే తమ ప్రభుత్వం ప్రజా పాలనకు శ్రీకారం చుట్టిందని దేవరకొండ నేనవత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవరంనాడు కొండమల్లేపల్లి మండలంకొర్రోని తండాలో 20 లక్షల రూపాయలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసిన దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను తప్పకుండ అమలు చేస్తున్నదని, అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశ పెట్టామని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా మిగిలిన పథకాలు 100 రోజుల్లో అమలు చేస్తామని,ఎవ్వరు ఎటువంటి అపోహలు నమ్మవద్దు అని కోరారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చినట్టుగా ఇందిరమ్మ ఇళ్లు అంద చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మెన్ దూదిపాల వేణుధర్ రెడ్డి,ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి,వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నల్లగొండ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ ఎమ్. ఏ సిరాజ్ ఖాన్, ఎంపిటిసిలు రామావత్ రాణి రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, కొర్రోని తండా సర్పంచ్ కొర్ర లచ్చిరం, ఉప సర్పంచ్ కొర్ర లతా పాండు, మాజీ ఎంపీటీసీ కొర్ర బిక్కు పంతు, మాజీ సర్పంచ్ లాల్ సింగ్, కాంగ్రెస్ నాయకులు నాగరాజు, యుగంధర్,గ్రామ పెద్దలు దన్ సింగ్ నాయక్, భగుడు, చేత్యా, శీను, చిన్న , కేతావత్ పాండు, రాములు, కిషన్, నాను,శ్రీకాంత్, శ్రీనుతదితరులు పాల్గొన్నారు




## వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించిన మహేశ్వరం సిఐ ముణి

మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి జనవరి 27వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక 2024 నూతన క్యాలెండర్ ను మహేశ్వరం సిఐ ముణి ఆవిష్కరించడం జరిగినది.ఈ సందర్భంగా సిఐ ముణి మాట్లాడుతూ ప్రతి సమస్యను ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ అధికారులకు తెలియపరుస్తూ ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న వార్త మిర్రర్ దినపత్రిక సేవలని కొనియాడారు.! "వాస్తవాలకు ప్రతిరూపం" అనే నినాదంతో పాఠకులకు ఆదరాభిమానాలతో ముందుకెళ్తున్న వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక సేవలు అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట్ రెడ్డి, వార్త మిర్రర్ దినపత్రిక మహేశ్వరం ప్రతినిధి మోదిని సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## చట్టాలపై అవగాహన

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి జనవరి 27ఏకాగ్రతతో చదివితేనే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని ఇబ్రహీంపట్నం కోర్టు సీనియర్ సివిల్ జడ్జి శంకర్ శ్రీదేవి అన్నారు.చట్టాలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా "నేషనల్ గర్ల్స్ చైల్డ్ డే" సందర్భంగా, బాలికలకు ఆపద వచ్చినప్పుడు ఏ పరిస్థితులను ఎదుర్కోడానికి ధైర్యంగా ఉండాలి. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహణ పెంచుకోవాలని అన్నారు. చిన్న చిన్న విషయాలకు గొడవపడి కోర్టు చుట్టూ తిరిగి డబ్బు సమయాన్ని వృధా చేసుకోవద్దని సూచించారు.బాల్య వివాహాలు, సైబర్ మోసాలపై ఆమె విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించిన చౌటుప్పల్ సీఐ సెగ్గం దేవేందర్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి 27

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో "వార్త మిర్రర్" తెలుగు దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను చౌటుప్పల్ సీఐ సెగ్గం దేవేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. తననంతరం సీఐ దేవేందర్ మాట్లాడుతూ వార్త మిర్రర్ దినపత్రిక ప్రజా సమస్యలను వెలుగెత్తి చాటుతుందని అట్టి సమస్యల పరిష్కారానికై తన వంతు పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉదరి నరసింహ,మున్సిపల్ అధ్యక్షుడు సూర్వి నర్సింహా గౌడ్,కాంగ్రెస్ పార్టీ యువజన జిల్లా కార్యదర్శి జువ్వి నరసింహ,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,పెద్దగోని రమేష్ గౌడ్ ,చరణ్, శ్రీనివాస్, ఏఎస్ఐ జంగయ్య, మండలం రిపోర్టర్ ఆరుట్ల లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు..





## మంత్రులకు పలు సమస్యలపై వినతి పత్రం అందించిన కాంగ్రెస్ నాయకులు

### మహేశ్వరం మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి,అందుగుల సత్యనారాయణ

మహేశ్వరం వార్త మిర్రర్ జనవరి 27 : ఈ రోజు కందుకూరు మండలం నుండి మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ క్రింద విషయాలపైన సెక్రటేరియట్ లో మంత్రులను కలిశారు (1) : మహేశ్వరం నియోజకవర్గం లో ప్రతి గ్రామానికి బస్సుల సంఖ్య పెంచాలని పొన్నం ప్రభాకర్( రవాణా శాఖ, బిసి సంక్షేమ శాఖ) – గారిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. (2) : మహేశ్వరం నియోజకవర్గం పులిమామిడి లో గల చీకటి వెంకటేశ్వర స్వామి దేవాలయం లో దీప్పాదుప్ప నైవేదల కోసం అలాగే దేవాలయాల అభివృద్ధి కోసం ప్రతేక ద్రుష్టి పెట్టాలని కొండా సురేఖ(అటవీ శాఖ, దేవాదాయ, పర్యావరణ శాఖ గారిని కోరడం జరిగింది. (3) : ధరణి పోర్టలను ప్రక్షాళన చేయాలనీ కోదండ రెడ్డి ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిఅలాగే దెబడగూడ గ్రామానికి అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం శ్రీధర్ బాబు( ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారలు )గారికి రావలసిందిగా ఆహ్వానం పలికిన్నారు



## మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్న కెటిఆర్ -తెలంగాణ జనసమితి నాయకులు

మందమర్రి జనవరి 27: వార్త మిర్రర్ ప్రతినిధి అధికారం కోల్పోవడంతో కేటీఆర్ కు మతిస్థిమితం కోల్పోయాడని, అందుకే కోదండరాంను ఎలా ఎమ్మెల్సీ చేస్తారంటూ పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నాడని తెలంగాణ జన సమితి రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కోదండరాంపై కేటీఆర్ వ్యాఖ్యలకు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ జేఏసీ చైర్మన్ కోదండరాం పుణ్యామా అని బిఆర్ఎస్ నేతలు 9 సంవత్సరాలు అధికారం అనుభవిస్తూ, అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాష్ట్రంలో ఎన్నో మోసాలు చేశారని గుర్తు చేశారు. ప్రాజెక్టుల పేరు మీద లక్షల కోట్ల అప్పులు చేసి,రాష్ట్ర ఖజానాను తమ జేబులో నింపుకున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎంతోమంది విద్యార్థి, నిరుద్యోగులను మోసం చేసి, దోపిడీకి పాల్పడిన ఘన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని,నేడు వారు ఓటమి గురైన విషయాన్ని మర్చిపోయి మాట్లాడుతున్నారని తెలిపారు. నీళ్లు,నిధులు, నియామకాల కోసం తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్ర సాధనకు కీలక పాత్ర పోషించి, నీతి నిజాయితీగా నిలబడిన వ్యక్తిని ప్రజాస్వామ్య బద్ధంగా ఎమ్మెల్సీగా గౌరవించిన కాంగ్రెస్ పార్టీని అభినందించాల్సింది పోయి కేటీఆర్ పిచ్చిపిచ్చిగా మాట్లాడడం తగదని, అటువంటి మాటలు మానుకోవాలని హితవు పలికారు. ఎవరి చరిత్ర ఏమిటో ప్రజలకు తెలుసు అని అన్నారు.ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ కోదండరాంను నామినేట్ చేసిన కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రివర్గానికి టిజేఎస్ రాష్ట్ర, జిల్లా కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి బి బాబన్న, జిల్లా అధ్యక్షుడు రామచందర్ రెడ్డి, విద్యార్థి, యువజన సమితి జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్, సిరాజ్ లు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవం సందర్బంగా ఎన్కేఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల చిన్నారులకు బహుమతుల అందజేతలి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 27 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మోరిపిరాల గ్రామంలో శుక్రవారం రోజు 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొనిమోరిపిరాల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పాఠశాల యాజమాన్యం నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు దివంగత మోరిపిరాల ఎస్ఎంసీ (%ావీజ%) చైర్మన్ తెలంగాణ ఉద్యమ కళాకారుడు విద్యావంతుడు కీ, శే నల్ల కృష్ణ స్వామి స్మారకార్థం బహుమతులను ఎన్కేఎస్(%చీఖూ%, నల్ల కృష్ణస్వామీ)ఫౌండేషన్ చైర్మన్ నల్ల చంద్ర స్వామి మాదిగ ఆధ్వర్యంలో స్థానిక హెడ్ మాస్టర్ యాస పద్మారెడ్డి, సర్పంచ్ సామ తిర్మల్ రెడ్డి, దేవాలయ చైర్మన్ ముద్దసాని చిన్న శంకరయ్య, యువజన సంఘం అధ్యక్షులు ముద్దసాని శ్రీనివాస్, పాల సంఘం చైర్మన్ ఎద్దు స్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆంబోజు శేఖర్, ఎస్ఎంసీ(%ావీజ%)చైర్మన్ దేవళ్ల శ్రీధర్, వినుకర్ రావ్ ల చేతుల మీదుగా అందజేయడం జరిగింది.నవ భారత రాజ్యాంగ నిర్మాత డా,, బాబా సాహెబ్ అంబేద్కర్ మరియు మహనీయుల బాటలో విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎర్రవెల్లి నాగ మల్లు, ముత్యం అశోక్, కరుణాకర్, సుజాత, సూరారం సత్యం,గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## భౌతిక కాయానికి నివాళులు అర్పించిన తడిసిన మల్లారెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 27 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పుల్లాయిగూడెం గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త చిరుకూరి సత్తయ్య తల్లి చిలుకూరి నర్సమ్మ చనిపోగా వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి.వీరితో పాటు ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు బండి ఉప్పలయ్య గౌడ్,జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గాడిపల్లి ఉదయ్ కుమార్, చీరుకురి అంతయ్య, చిరుకురి నర్సయ్య, చిరుకురి నరేష్, తదితరులు ఉన్నారు.



## పల్లెర్ల గ్రామంలో గ్రామపంచాయతీ పాలకవర్గం సమావేశం "సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డిని పాలకవర్గాన్ని సన్మానించడం జరిగింది"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 27 :

గ్రామపంచాయతీ పాలకవర్గం చివరి సమావేశం నిర్వహించి అనంతరం గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని సర్పంచ్ మరియు వార్డు సభ్యులను గ్రామపంచాయతీ ఉద్యోగులు గ్రామపంచాయతీ సిబ్బంది ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ నాయిని నరసింహారెడ్డి మరియు పాలకవర్గం సభ్యులు మాట్లాడుతూ 5 సంవత్సరాల కాలంలో గ్రామాన్ని ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా గ్రామములో పచ్చదనం పరిశు భ్రత,గ్రామాన్ని అభివృద్ధి ప్రగతి పథంలో ముందు ఉంచడానికి ఈ పాలకవర్గం ఎంతో కష్టపడ్డదని అన్నారు.పంచాయితీ కార్యదర్శి గ్రామంలోఎల్లపుడూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు అని అన్నారు. కరోనా కష్టకాలంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఎంతో కష్టపడి పని చేశారని ఆశా కార్యకర్తలు గ్రామంలో ఏలాంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించారని అన్నారు. పచ్చదనం, ఉపాధి హామీ పథకంలో పని దినాల కల్పనలో ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామాన్ని ముందు ఉంచడానికి కృషి చేశారని అన్నారు. అంగన్ వాడి కార్యకర్తలు, విఓఏలు తమ వీధులను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాయిని నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ ఏనుగు స్వరూప మల్లారెడ్డి,వార్డు సభ్యులు పెదగాని అండాలు,లోడి శ్రీహరి,సోలిపురం నరసింహారెడ్డి, నాయిని లావణ్య,అంబోజు ఉషమ్మ,పెదగాని వెంకటయ్య, కొమ్ము రాజు,వస్తుపుల నిర్మల, లోడి వెంకన్న,పంచాయతీ కార్యదర్శి ఇంజ నరేష్, కారోబార్ నోముల స్వామి,ఫీల్డ్ అసిస్టెంట్ గుర్రం సురేష్,గ్రామపంచాయతీ సిబ్బంది యాదయ్య, అనసుర్య, పద్మ,పాపయ్య,రామ నరసయ్య, వెంకన్న, వంగపల్లి అర్జున్ ఉమా, అనసుర్య,కిష్టయ్య,ఆశ కార్యకర్తలు పొడుగు చంద్రకళ, ఏలూరి కవిత,అంగన్వాడీ కార్యకర్తలు భాగ్యమ్మ, అండాలు, మేఘలత,మాధవి, విఓఏ లు మెడి రామలక్ష్మయ్య, కానుకుంట్ల శ్రీనివాస్,కొమ్ము సుచరిత, పాల్గొన్నారు.



## సైదాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 27 :యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు.గ్రామంలో దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని,కురుమ సంఘం భవనాన్ని,రైతు వేదిక భవనాన్ని ప్రారంభించారు.



## ఈనెల 30న వంగపల్లిలో నిర్వహించే రైతు సంక్షేమ సంఘం సమావేశానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని ఆహ్వానించిన రైతు సంక్షేమ సంఘం సభ్యులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 27 :

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో ఈ నెల 30న రైతు వేదికలో జరిగేటటువంటి రైతు సంక్షేమ సంఘం సమావేశానికి ముఖ్య అతిథిగా రావలసిందిగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని రైతు సంక్షేమ సంఘం సభ్యులు ఆహ్వానించడం జరిగింది. అలాగే రైతు సంక్షేమ సంఘం క్యాలెండర్ ను ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జి వేణుగోపాల్ రాష్ట్ర కార్యదర్శి పద్మ మరియు జిల్లా అధ్యక్షులు కేతావత్ మహేందర్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీశైలం వంగపల్లి గ్రామ సర్పంచ్ బాలరాజ్ గౌడ్ యాదగిరిగుట్ట ఎంపీపీ చిర్రా శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## జనతా టీవీ క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జేడంగే

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 27 :

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లో జనతా టీవీ 2024 క్యాలెండర్ ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే జేడంగే వారి కార్యాలయంలో శనివారం రోజున వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం జనతా టీవీ యాజమాన్యానికి మరియు రిపోర్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనతా టీవీ స్టాఫ్ రిపోర్టర్ మొహమ్మద్ షానూర్, రిపోర్టర్ పాష పాల్గొన్నారు.



## నల్లగొండ టౌన్ లక్ష్మీ గార్డెన్స్ లో నల్లగొండ అసెంబ్లీ నియోజవర్గ స్థాయి ఆత్మీయ సమావేశానికి హాజరైన

యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 27 :నల్లగొండ టౌన్ లక్ష్మి గార్డెన్స్ లో నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి , యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , నల్లగొండ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి , శాసనమండలి సభ్యులు మాంకేన కోటిరెడ్డి , మాజీ శాసనసభ సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి , గాదరి కిషోర్ , రవీంద్ర కుమార్ రమావత్ , నల్లమోతు భాస్కర్ రావు , నల్లగొండ జిల్లా మరియు నియోజకవర్గ స్థాయి నాయకులు పాల్గొన్నారు.



## ఎలక్ట్రిషన్ల సంఘం బలోపేతానికి కృషి చేయాలి

మందమర్రి జనవరి 27: వార్త మిర్రర్ ప్రతినిధి

ఎలక్ట్రిషన్లందరూ ఐక్యమత్యంతో సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఎలక్ట్రిషన్ కమిటీ పట్టణ అధ్యక్షుడు ఎండి అజీజుర్ రహ్మాన్ పిలుపునిచ్చారు. పట్టణ ఎలక్ట్రిషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ఎలక్ట్రిషన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా థామస్ ఆల్వా ఎడిసన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సొసైటీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేడు ప్రపంచం విద్యుత్ దీప కాంతులతో, పగలు రేయి అనే బేధం లేకుండా, అన్ని పనులు చక్కగా చేసుకునేందుకు కారణం ఎడిసన్ అని తెలిపారు. విద్యుత్ బల్బును కనిపెట్టిన థామస్ ఆల్వా ఎడిసన్ బల్బును ఆవిష్కరించిన రోజును ఎలక్ట్రిషన్ దినోత్సవంగా ఎలక్ట్రిషన్లందరూ పండుగలాగా నిర్వహించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి పిల్లి మల్లేష్, కోశాధికారి మడ్డి వేణుగోపాల్ గౌడ్, సభ్యులు కుమార్, వై సురేష్, కే వాసు, ఎండి మొయినూర్ రెహమాన్,జి శేఖర్, రవీందర్, మధుకర్, అనిల్, లక్ష్మణ్, రబ్బానీ, హైమద్, శివప్రసాద్, సయ్యద్ జమీల్, మల్లేష్, సందీప్ ఎండి సమీర్ లు పాల్గొన్నారు.



## కేకే 5 గని రహదారికి ప్రారంభమైన మరమ్మతులు తీరనున్న కార్మికుల ఇబ్బందులు

మందమర్రి జనవరి 27: వార్త మిర్రర్ ప్రతినిధి ఏరియాలోని కేకే 5 గని కి వెళ్లే రహదారి పాడై పోవడంతో విధులకు హాజరయ్యే కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో కార్మికులు అవస్థలు వర్ణనాతీతం. రహదారికి మరమ్మతులు చేయాలని ఎన్నిసార్లు విన్నవించుకున్న కేవలం తాత్కాలిక మరమ్మతులు మాత్రమే నిర్వహించారు. తాత్కాలికంగా మరమ్మతులు నిర్వహించడంతో రహదారి మరింత ప్రమాదకరంగా మారిందే తప్ప, సమస్య పరిష్కారం కాలేదు. ఆ రహదారిపై ఎంతోమంది కార్మికులు జారిపడి,గాయాల పాలైన సంఘటనలు సైతం కలవు. రోడ్డుకు మరమ్మతులు చేయాల్సిందిగా గతంలో అనేకసార్లు పత్రికల్లో కథనాలు రావడం, కార్మిక సంఘాలు ఆందోళన చేయడం జరిగింది. ఎట్టకేలకు శనివారం సింగరేణి ఏరియా యజమాన్యం గనికి వెళ్లే రోడ్డుకు మరమ్మతు పనులను సింగరేణి సివిల్ ఎస్ ఈ జయప్రకాష్, సూపర్వైజర్ రామ్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలుపొందిన ఏఐటీయూసి గని ఫిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ మాట్లాడుతూ, గణికి వచ్చే రహదారిని కి మరమ్మతు చేయాలని గుర్తింపు సంఘంగా ఏఐటీయూసి నాయకులు ఏరియా జిఎం ఏ మనోహర్ దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన జిఎం ఏరియా సివిల్ అధికారులకు మరమ్మత్తు చేపట్టాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. సమస్యపై సకాలంలో స్పందించి, రోడ్డు పనులు ప్రారంభించినందుకు ఏరియా జిఎం ఏ మనోహర్ కు,సివిల్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిరంతరం కార్మిక సమస్యల సాధన తోపాటు హక్కుల ధ్యేయంగా, గుర్తింపు సంఘంగా బాధ్యతాయుతంగా పనిచేస్తామన్నారు. అంతకు ముందు రోడ్డు మరమత్తు పనులను గని మేనేజర్ భూశంకరయ్య,గని సంక్షేమ అధికారి మాస్కుల కార్తీక్ లు పరిశీలించారు.

## బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన గంధమాల ఆనంద్ గౌడ్ ని ఘనంగా సన్మానించిన రాదారపు మల్లేశం, గుదే మధుసుదన్



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 27 : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన గంధమాల ఆనంద్ గౌడ్ ని ఈరోజు మోత్కూరు మండలం ఓబిసి మోర్చా అధ్యక్షులు రాదారపు మల్లేశం, మోత్కూర్ రూరల్ మండల ఉపాధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ హైదరాబాద్ లో తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది.



## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంని పరామర్శించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 27 :

తేదీ :26-01-2024 శుక్రవారం రోజన హైదరాబాదులోని ఏఐజి హాస్పిటల్ లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించారు. వీరితోపాటు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ నాగేశ్వర రెడ్డి, సిపిఎం రాష్ట్ర నాయకులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని, యస్ వీరయ్య మరియు కుటుంబ సభ్యులు ఉన్నారు.



## కేకే 5 గని రహదారికి ప్రారంభమైన మరమ్మతులు తీరనున్న కార్మికుల ఇబ్బందులు

మందమర్రి జనవరి 27: వార్త మిర్రర్ ప్రతినిధి ఏరియాలోని కేకే 5 గని కి వెళ్లే రహదారి పాడై పోవడంతో విధులకు హాజరయ్యే కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో కార్మికులు అవస్థలు వర్ణనాతీతం. రహదారికి మరమ్మతులు చేయాలని ఎన్నిసార్లు విన్నవించుకున్న కేవలం తాత్కాలిక మరమ్మతులు మాత్రమే నిర్వహించారు. తాత్కాలికంగా మరమ్మతులు నిర్వహించడంతో రహదారి మరింత ప్రమాదకరంగా మారిందే తప్ప, సమస్య పరిష్కారం కాలేదు. ఆ రహదారిపై ఎంతోమంది కార్మికులు జారిపడి,గాయాల పాలైన సంఘటనలు సైతం కలవు. రోడ్డుకు మరమ్మతులు చేయాల్సిందిగా గతంలో అనేకసార్లు పత్రికల్లో కథనాలు రావడం, కార్మిక సంఘాలు ఆందోళన చేయడం జరిగింది. ఎట్టకేలకు శనివారం సింగరేణి ఏరియా యజమాన్యం గనికి వెళ్లే రోడ్డుకు మరమ్మతు పనులను సింగరేణి సివిల్ ఎస్ ఈ జయప్రకాష్, సూపర్వైజర్ రామ్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలుపొందిన ఏఐటీయూసి గని ఫిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ మాట్లాడుతూ, గణికి వచ్చే రహదారిని కి మరమ్మతు చేయాలని గుర్తింపు సంఘంగా ఏఐటీయూసి నాయకులు ఏరియా జిఎం ఏ మనోహర్ దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన జిఎం ఏరియా సివిల్ అధికారులకు మరమ్మత్తు చేపట్టాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. సమస్యపై సకాలంలో స్పందించి, రోడ్డు పనులు ప్రారంభించినందుకు ఏరియా జిఎం ఏ మనోహర్ కు,సివిల్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిరంతరం కార్మిక సమస్యల సాధన తోపాటు హక్కుల ధ్యేయంగా, గుర్తింపు సంఘంగా బాధ్యతాయుతంగా పనిచేస్తామన్నారు. అంతకు ముందు రోడ్డు మరమత్తు పనులను గని మేనేజర్ భూశంకరయ్య,గని సంక్షేమ అధికారి మాస్కుల కార్తీక్ లు పరిశీలించారు.



## గ్రామ కో ఆర్డినేటర్లను విధుల్లోకి తీసుకోవాలని ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేత

వలిగొండ వార్త మిర్రర్ జనవరి: 27

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ సాక్షర భారత్ మండల గ్రామ కో ఆర్డినేటర్లును విధుల్లోకి తీసుకోవాలని లేదా ప్రత్యామ్నాయ ఉద్యోగం కల్పించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి మండల సాక్షర భారత్ గ్రామ కోఆర్డినేటర్లు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ కోమిరే బాలేశ్వర్ సాక్షర భారత్ గ్రామ కోఆర్డినేటర్ల మండల అధ్యక్షులు బుగ్గ బీరప్ప గ్రామ కోఆర్డినేటర్లు నీలం నరేందర్ పోలేపల్లి, బాల నరసింహ, రొయ్యల,రజిత, సునీత,ధనలక్ష్మి, మాధవి,సుజాత, చైతన్య ప్రతిభ స్వరూప,స్వప్న, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పాలకవర్గం నాలుగవ వార్షికోత్సవ సంబరాలు

వార్త మిర్రర్ జనవరి 27 : మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ నూతన కార్యాలయంలో బడంగ్ పేట్ కౌన్సిల్ సభ్యుల పదవీకాలం నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరిగిన వేడుకల్లో పాల్గొన్న మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ సహకరించిన ప్రజలకు, కార్పొరేటర్లకు, కో ఆప్షన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మీ అందరి సహకారంతో బడంగ్ పేట్ కార్పోరేషన్ అభివృద్ధి కోసం కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కమిషనర్ సుమన్ రావు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి జనవరి27

ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని నాగన్ పల్లి, పోల్కంపల్లి, ముక్కునూరు,దండుమైలారం గ్రామాలలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, జడ్పిటిసి భూపతిగళ్ల మహిపాల్,ఎంపీపీ కృపేష్ తో కలిసి ఆయా గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, అధికారులతో కలిసి పలుఅభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యేను కలిసిన ఆయా గ్రామాల ప్రజలు గత ప్రభుత్వ పాలన యొక్క అసమర్థత వల్ల అనేకమైనటువంటి సమస్యలు అలాగే ఉండిపోయాయని, వాటి పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోవాలని విన్నవించుకోవడం జరిగింది..ప్రజల సమస్యలు విన్న ఎమ్మెల్యే భరోసాను కల్పిస్తూ నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ గ్రామాల అధ్యక్షులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ ఎస్ సి ఐ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## ర్నాక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిన్నారుల నృత్య ప్రదర్శన

సికింద్రాబాద్ ,వార్త మిర్రర్ జనవరి 27.. తార్నాక లోని తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు చేపట్టిన నృత్య ప్రదర్శన ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా చిన్నారులు జాతీయ భావాన్ని పెంపొందించే విధంగా వివిధ నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మోహన్ రావు, మాజీ అధ్యక్షులు చిన్నయ్య, శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఎంఎం హుస్సేన్, డి. హరి కుమారి తోపాటు పలువురు పాల్గొన్నారు.



## సికింద్రాబాద్ పీజీ కళాశాల వసతి గృహం లోకి ఆకతాయిలు వచ్చిన నేపథ్యంలో విద్యార్థుల సమస్యలను

### అడిగి తెలుసుకున్న వైస్ ఛాన్స్ లర్ ప్రొ. రవీందర్ యాదవ్

### హాస్టల్ చుట్టూ పది అడుగుల ఎత్తులో గోడ నిర్మాణం చేపడతామని హామీ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 27.... ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిధిలోని సికింద్రాబాద్ పీజీ కళాశాల విద్యార్థులతో ఉపకులపతి ఆచార్య దండెబోయిన రవిందర్ యాదవ్, రిజిస్ట్రార్ ఆచార్య పి. లక్ష్మినారాయణ సమావేశమయ్యారు. యూనివర్శిటీ అధికారులతో కలిసి పీజీ కళాశాల మొత్తం కలియతిరిగారు. ఇటీవల ఇద్దరు దుండగులు మహిళా కళాశాల వసతి గృహాల్లోకి ప్రవేశించే ప్రయత్నం చేసిన విషమై సమీక్షించారు. తిరిగి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సత్వరమే రాత్రి సమయంలో ఇద్దరు పరుషులు, ఇద్దరు మహిళలతో కూడిన భద్రతా సిబ్బందిని నియమిస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థినుల భద్రత కోసం వసతి గృహం చుట్టూ పది అడుగుల ఎత్తుతో గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని వివరించారు. పూర్తి స్థాయిలో సీసీ కెమెరాల ఏర్పాటు, మెస్, వసతి గృహాల్లో ఉన్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పీజీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రవికుమార్ జాస్తి, విద్యార్థి సంక్షేమ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ రాజేంద్ర నాయక్, ప్రొఫెసర్ నవీన్ కుమార్, చీఫ్ వార్డెన్ డాక్టర్ కొర్రెముల శ్రీనివాస్, డాక్టర్ కళ్యాణ లక్ష్మి సహా ఆయా విభాగాల బాధ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## శివాజీ విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమానికి స్వచ్ఛందంగా విరాళాలు ఇస్తున్న దాతలు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 27 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించనున్న గెరిల్లా పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమానికి మన శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోరే మల్లేశం మరియు కమిటీ సభ్యులు కోరగా స్పందించి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు..."దాతల వివరాలు"కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్(పల్లె పహాడ్)30,116/- రూ,,లుబీలింగరాజు పల్లి సర్పంచ్ ఎర్ర గీత విఠల్ రెడ్డి 10,116 /- రూ,,లుబీతీపిరెడ్డి గోపాల్ రెడ్డి (మోత్కూరు జడ్పీహైస్కూల్ హెడ్మాస్టర్)10,116/- రూ,,లుబీశ్రీ రామలి0గేశ్వర నాట్య కళమండలి అధ్యక్షులు గుండెగానీ ఐలయ్య 10,116/- రూ,,లుబీవైస్ ఎంపీపీ బాషబోయిన పద్మ - పాపయ్య యాదవ్ 5,116/- రూ,,లుబీ పుల్లాయిగూడెం సర్పంచ్ పెసర గిరిజ - గోపాల్ రెడ్డి 5116/- రూ,,లుబీపల్లెర్ల ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి 5116/- రూ,,లుబీమన్నే అంజయ్య (రిటైర్డ్ ఎంఈఓ)5116/- రూ,,లుబీబిజెపి జిల్లా నాయకులు బొట్టు అబ్బయ్య (ఖప్రాయిపల్లి)-5116/- రూ,,లుబీమోరిపిరాల మాజీ సర్పంచ్ పంజాల స్వామి గౌడ్ 5116/- రూ,,లుబీఈ కార్యక్రమంలో శివాజీ యువజన మండలి అధ్యక్షులు కోరే మల్లేష్, సభ్యులు కోరే అశోక్, మొలుగురి రాజు, మల్ల క్రాంతి, లోడి నిఖిల్, తొండల అనిల్,కోరే మహేష్,పంజాల రాజు, ఉగ్గే ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ ఎంపీగా టికెట్ కేటాయించాలని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బయోడేటాను అందజేసిన మోతే శోభన్ రెడ్డి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 27 ....మలిదశ ఉద్యమకారుడు, బీ ఆర్ ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ను బీఆర్ఎస్ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. తనకు సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తూ బయోడేటాను అందజేశారు. బయోడేటా వివరాలు నేను అనగా మోతె శోభన్ రెడ్డి తమరితో మనవి చేయునది ఏమనగా నేను పార్టీ ఆవిర్భావం నుండి కొనసాగుతున్నాను. గ్రేటర్ హైదరాబాద్లో పార్టీలో చేరిన వ్యక్తిని పిడికిలి మందిలో నేను ఒక్కడిని. గతంలో నేను అనేకసార్లు సికింద్రాబాద్ శాసనసభ, పార్లమెంటు పార్టీ టిక్కెట్టు ఆశించినాను. మొదటి నుండి ఉద్యమంలో కీలకపాత్ర పోషించినాను. పార్టీ అప్పజెప్పిన ప్రతి కార్యక్రమాలు విజయవంతం చేసినాను. గతంలో ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షునిగా, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, కరీంనగర్ జిల్లా ఎన్నికల ఇంచార్జీగా మరియు హైదరాబాద్ కో-కన్వీనర్ గా పనిచేసినాను. కావున తమరు తొలి ఉద్యమకారుడు, అమరుల కుటుంబం నుండి నా యొక్క అభ్యర్థిత్వాన్ని పరిశీలించి నాకు సికింద్రబాద్ లోక్ సభ టిక్కెట్టు కేటాయించగలరని కోరి ప్రార్థించుచున్నానని విజ్ఞప్తి చేశారు.



## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర స్థాయి సదస్సు ను జయప్రదం చేయండి

నడిగూడెం, జనవరి 27, వార్త మిర్రర్

ఈ నెల 29 న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలనిటి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బండారు గురవయ్య అన్నారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణపై జరిగే పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. వచ్చే పార్లమెంట్ సమావేశంలోనే ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. సమావేశానికి మాదిగ మేధావులు,ప్రొఫెసర్లు ఏబిసిడి వర్గీకరణ మద్దతు ఇచ్చే ప్రజా సంఘాలు నాయకులు,అన్ని వర్గాల ప్రజలు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం కందుకూరి వీరబాబు,బండారు నాగరాజు,బండారు శ్రీనివాసు,బొడ్డుపల్లి కృష్ణయ్య,నెమ్మది సత్యం తదితరులు పాల్గొన్నారు....



# పట్నంలో ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన పద్మశ్రీ డాక్టర్ మొగులయ్య

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి జనవరి 27

ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో సమూహంగా ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో ప్రముఖులు పద్మశ్రీ మొగలయ్య పాల్గొని ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ప్రజలను ఉద్దేశించి ఇబ్రహీంపట్నం చేరస్తాలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రామకృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐ వెంకటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



# రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి బిజెపిదే : బూర నర్సయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ జనవరి 27 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని ఆలేరు గౌడ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మోడీ ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని. కేంద్రంలో నరేంద్ర మోడీ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని, పేదల సంక్షేమమే మోడీ ధ్యేయమని అన్నారు.రాష్ట్రంలో 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నిధులు లేక దిక్కు తోచని స్థితిలో ఉందన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే బిజెపి అధికారంలో వస్తేనే సాధ్యమన్నారు.వచ్చే పార్లమెంట్ ఎలక్షన్ లో భువనగిరిలో బిజెపికి ఓటు వేసి కేంద్రంలో మోడీ నాయకత్వాన్ని బలపరచాలన్నారు.అలాగే ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.నర్సన్న బీమా పథకం కార్మికలు, కర్షకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ ,అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, పట్టణ మండల అధ్యక్షులు, బడుగు జహంగీర్,దూసరి రాఘవేంద్ర ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి తునికి దశరథ పట్టణ ప్రధాన కార్యదర్శులు పులిపలుపుల మహేష్, కటకం రాజు, మహిళమోర్చ జిల్లా కార్యదర్శి కుమ్మరిండ్ల లక్ష్మి బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు చింతకింది కీర్తన పట్టణ ఉపాధ్యక్షులు పగడాల శ్రీనివాస్ కళ్లెం రాజు, పట్టణ కార్యదర్శి అయిలి సందీప్ బీజేవైఎం పట్టణ అధ్యక్షులు పేరపు ఆనంద్ బిజెపి నాయకులు నంద గంగేష్ పత్తి రాములు పత్తి బందెల సుభాష్ రాజు ఎండీ మాక్సుద్ వడ్డెమాను నరేందర్ సుంకరి సృజన్ పాల్గొన్నారు.



# కారు నుండి రూ.4.74లక్షలు చోరీ చేసిన దొంగ అరెస్టు

మిర్యాలగూడ, జనవరి:- 27 (వార్త మిర్రర్ )ఆగి ఉన్న కార్లలో ఉంచిన విలువైన వస్తువులను దొంగిలించే అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు చేయడం జరిగినది వివరాల్లోకి వెళితే తేదీ 13 9 20 23 రోజు మిర్యాలగూడ రిజిస్ట్రేషన్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ ముగించుకొని డబ్బులు కారులో ఉంచుకొని వెళుతున్న కారును పైన హొదా ఇచ్చిన దొంగలు వెంబడించి దామరచర్ల మండలం లోని క్రాంతి హొటల్ ముందు పార్క్ చేసి భోజనానికి వెళ్ళినది గమనించి కారు ముందు అద్దం పగలగొట్టి అందులో ఉంచిన బ్యాగును దొంగిలించుకుని వెళ్లాడు. బ్యాగులో 4 లక్షల 74 వేల రూపాయలు దొంగిలించినట్టు వాడపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. శనివారం మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నర్సింహులు సిబ్బంది గూడూర్ ఎక్స్ రోడ్ వద్ద మధ్యాహ్నం రెండు గంటల సమయంలో వాహన తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి మోటార్ సైకిల్ పై వస్తూ పోలీసులను చూస్తూ పారిపోతుండగా పట్టుకొని విచారించగా తాను చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడు. అదేవిధంగా మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో దొంగిలించుకుని తన గ్రామమైన నెల్లూరు జిల్లా కప్పరాల తిప్పకు వెళుతున్నట్టు తుపాకుల హనుక్ కుమార్ నేరాలను ఒప్పుకున్నాడు. అతను డిసి చీటర్ ముద్దాయి హనుక్ కుమార్ ని స్థానిక జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మందు హాజరు పర్చగా జ్యూడిషియల్ కస్టడీకీ తరలించాలని ఆదేశించారు. తదుపరి విచారణ నిమిత్తం ఇతన్ని పోలీస్ కస్టడీకి తీసుకొని ఇతర కేసులలో ఇతని ఉన్న విషయాల గురించి పరిశీలిస్తామన్నారు.



# గుగ్గిళ్ల గ్రామంలో విశ్వ బ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో వీరబ్రహ్మమం గారి కథ

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి జనవరి 27

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గుగ్గిళ్ల గ్రామంలో విశ్వబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజున వీర బ్రహ్మంగారి కథను బుర్ర కథ కళారూపం ప్రదర్శన నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం చితలోరు గ్రామం కు చెందిన కళాకారులు రాములు,సోమనాథ చారి, యాదగిరిలు వీర బ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్రను బుర్ర కథ ద్వారా గ్రామ ప్రజలకు కళ్ళకు కట్టినట్లు కనబర్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వార్త మిర్రర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్

దేవరకొండ జనవరి 27 వార్త మిర్రర్

తెలంగాణ రాష్ట్రం లో తక్కువ సమయంలో ఎవరికి భయపడకుండా నిజాన్ని నికాసుగా రాసి ప్రజల పక్షాన నిలబడి ప్రజల ఆదరణ పొంది అతి తక్కువ సమయంలో పెద్ద శక్తిగా మార్చిన వార్త మిర్రర్ పేపర్ యజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన తాటికోల్ గ్రామ సర్పంచ్, రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మహిళా అధ్యక్షురాలు, భారత్ జోడోయాత్రి, స్టేట్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, టిపిసిసి ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేవరకొండ మండలం తాటికోల్ గ్రామంలో గ్రామపంచాయతీ, జిల్లా పరిషత్ హై స్కూల్లో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వార్త మిర్రర్ క్యాలెండర్ ను జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో తెలుగు రాష్ట్రాలలో పెద్ద శక్తిగా మార్చిన వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక పేపర్ క్యాలెండర్ ను ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని ఆమె తెలిపారు.ప్రభుత్వానికి ప్రజలకు వారధి లాగా పనిచేస్తూ ఎప్పటికప్పుడు వాస్తవాలను ప్రజలకు అందించడంలో పత్రికలు ముందు ఉంటాయని పేర్కొన్నారు. నిజాలు నిర్భయంగా రాస్తూ మంచి కథనాలతో ముందుకు వెళ్లాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్త మిర్రర్ దేవరకొండ నియోజకవర్గం ఆర్సి ఇంచార్జ్ పగిడిమర్రి యాదగిరి,ఎరుకల అశోక్,పబ్బు వెంకటేష్ ,జూలూరి అంజయ్య,పల్స కొండయ్య, పలకూర్ల నరేష్, ఏకుల శీను,ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు..

# సిఐ మహేందర్ రెడ్డి బదిలీ నూతన సిఐ గా బాలభద్ర రవి



మందమర్రి జనవరి 27: వార్త మిర్రర్ ప్రతినిధి మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వహించిన జి మహేందర్ రెడ్డి ఐజిపి మల్టీ జోన్ 1 కు బదిలీ కాగా,ఆయన స్థానంలో అదిలాబాద్ పిఎస్ఆర్ పరిధిలో (అటాచ్డ్ పై హైదరాబాద్ ట్రాఫిక్ సేఫ్టీ వింగ్)లో విధులు నిర్వహిస్తున్న బాలభద్ర రవి మందమర్రి సర్కిల్ కు బదిలీ అయ్యారు. రవి గతంలో పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ గా విధులు నిర్వహించారు.కాగా గత సంవత్సరం మార్చి 18న మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మహేందర్ రెడ్డి అనతి కాలంలో సర్కిల్ పరిధిలో ప్రజల మన్ననలు పొందారు. సర్కిల్ పరిధిలో శాసనసభ ఎన్నికలను, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించిన ఖ్యాతిని పొందారు.



# నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

## ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ :నారాయణపుర్ మండలంలోని కోతులపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన కోతులాపురం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు ప్రజాపాలన అంటే ప్రజల కోసమే అని ఎవరికి ఏ సమస్య ఉన్న అందరికి అందుబాటులో ఉంటానన్నారు..మీ గ్రామంలో గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు..ప్రత్యేకంగా బెల్టు షాపులు బంధు చేయాలని ప్రజాలకు సూచించారు.. బెల్టు షాపులను బంధు చేసి ఆడవారికి బహుమతిగా ఇస్తానన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొట్ట సత్తయ్య, ఎంపీపీ ఉమాదేవి, జెడ్పిటిసి వీరమల్ల భానుమతి, డి.ఈ బాలచందర్, ఎంపీడీవో రాములు, ఎంపీఓ నర్సింగరావు,ఏ.ఈ.జానయ్య, ఎంపిటిసి శివరాత్రి కవిత,ఉప సర్పంచ్ ఇద్దయ్య, పంచాయతీ కార్యదర్శి దశరథ, వార్డు సభ్యులు కోత్త కొమురయ్య, ఈదులకంటి పద్మ, సందీప్ కుమార్, పాలకుర్ల జయమ్మ, వల్లందాసు మల్లమ్మ, కురిమిద్ద అనసూయ, కారోబార్ నరసింహచారి, సిబ్బంది ,గ్రామ ప్రజలు , అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# నర్సరీని సందర్శించిన రఘువరన్

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, జనవరి27:జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో శనివారం రోజున జిల్లా పరిషత్ సీఈఓ రఘువరన్ మేడిపల్లి కేంద్రంలో పరిశుభ్రత మరియు నర్సరీ లను సందర్శించారు.వీరి వెంట ఎంపీడీవో వెంకటెస్ యాదవ్, కార్యదర్శి శ్రీనివాస్, సర్పంచ్ క్యాతం వరలక్ష్మి -మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య పిలుపు

చింతపల్లి వార్తమిర్రర్, జనవరి 27 కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానం నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బందును జయప్రదం. చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య కోరారు. శనివారం నాడు చింతపల్లి మండలంలో జరిగిన సీఐటీయూ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కార్మిక ప్రజావ్యతిరేక విధానం అవలంబించారని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే దేశంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలను భర్తీ చేస్తామని, బ్యాంకులో దాచుకున్న నల్ల డబ్బులు బయటికి తీసి భారత దేశంలోని ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు అకౌంట్ లో జమ చేస్తారని ప్రపంచంలోనే భారతదేశాన్ని అభివృద్ధిలో అగ్ర భాగాన నిలబెడతానని కార్మికులు అనేక త్యాగాలతో పోరాడు సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోర్టులను తెచ్చారని అన్నారు. కనీస వేతనాలు నిర్ణయించే నిర్ణయానికి స్వస్తి పలికారని కనీస.వేతనం 26,000 నిర్ణయించేందుకు అంగీకరించడం లేదని సమ్మె కార్మికులు పోరాడి సాధించిన సమ్మె హక్కును కాలరాస్తున్నారు అన్నారు. పెట్టుబడుదారుల లాభాల కోసం తిరిగి 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారని కాంటాక్ట్ లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి దోపిడీకి గురి చేస్తున్నారన్నారు.వ్యవసాయ కూలీలకు జీవనాధారంగా ఉన్న గ్రామీణ ఉపాధి పథకానికి బడ్జెట్ తగ్గిస్తున్నారని ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించినందుకు నిరాకరిస్తున్నారని ప్రతి వ్యక్తికి రోజులు పని 600 రూపాయలు రోజువారి వేతనం ఇవ్వాలన్న డిమాండ్లను ఖాతరు చేయకుండా దేశంలో సుమారు కోటి మంది పనిచేస్తున్న కేంద్ర స్కీములకు.ప్రభుత్వ నిధులతో కోత పెడుతున్నారని ఐఎల్ఓ తీర్మానం



ప్రకారం వీరిని కార్మికులుగా గుర్తించాలని కనీస వేతనాలు ఇవ్వాలన్న డిమాండ్లను చెయ్యకపోవడం దుర్మార్గమని ఆయన అన్నారు. ప్రభుత్వం.2021 లో విడుదల చేసిన ఐదు కనీస వేతనాలు జీవోలను గెజిట్ చేసి అమలు చేయాలని అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నాగటి నాగరాజు,ఆశా వర్కర్లు, తిరుగుల్ల పుష్పలత, నవ్య సుంకోజు, పద్మ రెడ్డి మౌని,లావణ్య గడల,విమల జబ్బు పార్వతి నేనావత్ జ్యోతి, కట్ట విజయ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆశ వర్కర్ల చింతపల్లి మండల కమిటీని ఏకగ్రీవంగా 21. మందితో ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షులుగా. తిరుగుల్ల.పుష్పలత. ఉపాధ్యక్షులుగా ఎస్ పద్మ,డి లావణ్య, ప్రధాన కార్యదర్శిగా గడెలవిమల, సహాయ కార్యదర్శులుగా జబ్బు పార్వతి, దీనవుని నవ్య, కోశాధికారులుగా నేనావత్ జ్యోతి, కట్ట విజయ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



# చింతకుంట్ల గ్రామంలో పల్లె దవఖాన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బాలునాయక్

కొండమల్లేపల్లి జనవరి 27 వార్త మిర్రర్ :ప్రజలకు దూరభారాన్ని తగ్గించి ప్రజల చెంతకే వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో పల్లె దౌఖానాలు ఏర్పాటు చేస్తున్నామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామంలో 20 లక్షల రూపాయలతో పల్లె దవఖాన భవన నిర్మాణానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సంక్షేమ దృష్ట్యా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారుగ్రామాలలో ప్రజల అవసరాల దృష్ట్యా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజలకు ఆ సౌకర్యం కలగకుండా ప్రజల చెంతకే వైద్యం అందించాలని సదుద్దేశంతో ప్రభుత్వం గ్రామాలలో పల్లె దవఖానాలు నిర్మాణాలు చేపడుతుందని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేస్తుందని వారన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టామని, మిగిలిన పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్, పీసీసీ మెంబర్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, ఎంపీపీ రేఖ శ్రీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ సభ్యులు ఎంఏ సిరాజ్ ఖాన్, ఎంపిటిసిలు రామావత్ రాణీ రాజు నాయక్, చింతకుంట్ల గ్రామ సర్పంచ్ పందిరి రుద్రమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ యేకుల సురేష్, కాంగ్రెస్ నాయకులు కొర్ర నాగరాజు, మోయిన్, గణేష్ నాయకులు పానుగంటి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు యేకుల అంబేద్కర్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు..






# రసాభాసగా మండల సర్వసభ్య సమావేశం సమస్యలపై అధికారులను నిలదీసిన సభ్యులు

మందమర్రి జనవరి 27: వార్త మిర్రర్ ప్రతినిధి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం నిర్వహించిన 21వ సాధారణ సర్వసభ్య సమావేశం రసాభాసగా సాగింది. సభ్యులు పలు సమస్యలపై అధికారులను నిలదీశారు.గత ప్రభుత్వం హయాంలో రైతులకు పెట్టుబడి సాయం కింద రైతుబంధు చెల్లించడం జరిగిందని, నేటికీ రైతుబంధు ఎందుకు చెల్లాలించడం లేదని అధికారులను ప్రశ్నించారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. దీనికి మండల వ్యవసాయ అధికారి రాజేష్ బదులిస్తూ రెండు ఎకరాలు లోపు రైతులకు రైతుబంధు అందించడం జరిగిందని వివరించారు. గత ప్రభుత్వం మాదిరి రైతులందరికీ రైతుబంధు చెల్లించాలని సభ్యులు డిమాండ్ చేశారు. అదేవిధంగా గత ప్రభుత్వం పామాయిల్ రైతులను ప్రోత్సహిస్తూ, మండలంలో పామాయిల్ పరిశ్రమ ఏర్పాటుకు పూనుకుందని,ప్రస్తుతం కేటాయింపులో గందరగోళం నెలకొందని, పామాయిల్ పరిశ్రమ ఏర్పాటు చేయకపోతే పంట వేసిన రైతులకు నష్టం వాటిల్లుతుందన్నారు. అనంతరం పలు డిమాండ్ల మేరకు తీర్మానం చేశారు. ఈ సమావేశానికి మండల ఎంపిపి గుర్రం మంగా గౌడ్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎల్ రాజకుమార్, మండల జడ్పిటిసి వేల్పుల రవి,కో ఆప్షన్ సభ్యుడు నసీరోద్దీన్,పిఏసిఎస్ చైర్మన్ ఎస్ ప్రభాకర్,ఎంపిడిఓ పి శశికళ, మండల తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంఇఓ రమేష్, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి లు, ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.



## దేవరకొండ నియోజకవర్గ ఐఎన్ టియుసి అధ్యక్షునిగా మురళీకృష్ణ

నేరేడుగొమ్ము జనవరి 27 వార్త మిర్రర్ :నేరేడుగొమ్ము మండలంలోని పెద్దామునిగల్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పొట్టేపాక మురళీకృష్ణ ను దేవరకొండ నియోజకవర్గఐ ఎన్ టి యు సి అధ్యక్షునిగా నియమించారు. ఆ నియామక పత్రాన్ని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందచేసిన ఐ ఎన్టియుసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి.సంజీవరెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ సిఎల్పి నాయకులు జానారెడ్డి కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో పీఏసిఎస్ చైర్మన్ జాలా నర్సింహారెడ్డి,నేరేడుగొమ్ము మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లోకాసాని కృష్ణయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య,పాపనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేటిఆర్ అహంకార మాటలు తగ్గించుకోండి

## మానకొండూరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు

## శానగొండ శ్రవణ్ కుమార్



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి జనవరి 27

బి.ఆర్.ఎస్ కరీంనగర్ పార్లమెంట్ సోషల్ మీడియా సమావేశ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటిఆర్ మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాము .కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గలలో గెలిచిన బడుగు బలహీన వర్గాలకి చెందిన నాయకులు పొన్నం ప్రభాకర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఆది శ్రీనివాస్ ,మేడిపల్లి సత్యం ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేలుగా గెలిచారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకులు గెలుస్తే ఓర్వలేకపోతున్నారా కేటిఆర్ ,మీ దొరలే పాలించాలా కేటిఆర్ ఇంకా అధికారంలో ఉన్నాము అని భ్రమలో ఉండే మాట్లాడుతున్నారు.ఆరు గ్యారెంటీలు అమలు చెయకపోతే బట్టలుఊడదీసి కోడతాము అని మాట్లాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.కేటిఆర్ మీరు మీ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఇచ్చిన హామిలు నిరుద్యోగ భృతి ఇస్తామని ఇవ్వలేదు ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఇవ్వలేదు ఇంకా ఎన్నో హామిలు తీర్చనందుకు మిమ్మల్నీ ఎలా కొట్టాలి.బిఆర్ఎస్ నాయకులు బట్టలు ఊడదీసి కొడతామంటే మెము మా కాంగ్రెస్ కార్యకర్తలు చేతులు ముడుచుకొని లేరని, కాంగ్రెస్ కార్యకర్తలు ఒక్కసారి కన్నెర్ర చేస్తే రాష్ట్రంలో టిఆర్ఎస్ అలియాస్ బిఆర్ఎస్ మిగలదని హెచ్చరిస్తున్నాం. ప్రజాస్వామ్య దేశంలోని ఈ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలను ప్రజాస్వామ్యయుతంగా గౌరవించాలనే ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని,దీనిని చేతగాని తనంగా భావించి బట్టలు ఊడదీసి కొడతామంటే మా తడాఖా ఏంటో కూడా చూపిస్తామని బిఆర్ఎస్ నాయకులను హెచ్చరిస్తున్నాం. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలు అమలు చేస్తామని ప్రకటించామన్నారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన ఈ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం తెస్తామని చెప్పామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మొక్కవోని దీక్షతో ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు వచ్చిన అధిగమించిప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టడానికిప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే రెండు గ్యారెంటీలు అమలు చేశామని,మిగతా గ్యారంటీలను అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నాం.ఇలాంటి అసభ్యకర మాటలు మాట్లాడవద్దని హెచ్చరించారు.



## ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వక కలిసిన భీమ్ భరత్

చేవెళ్ల: జనవరి 27: (వార్త మిర్రర్ న్యూస్): చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ భరత్ శనివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఐటీ శాఖ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ , పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట నియోజకవర్గ నాయకులు ఉన్నారు.



## నూతన గోదాం ను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 27

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అయోధ్య గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్వర్యంలో నూతనంగా నిర్మించిన 300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం ను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ .ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి అశ్విని జాదవ్, పాక్స్ చైర్మన్ లు రాజ లింగం,ఏనుగు మల్లారెడ్డి,రాజీ రెడ్డి,ముత్యం రెడ్డి,వైస్ ఎంపీపీ మహేశ్వర రావు,సర్పంచ్ జీవన్ రెడ్డి, ఎంపీటీసీ రానవేణి భారతరవీందర్, ఉపసర్పంచ్ ఏనుగు రవీందర్, పాక్స్ వైస్ చైర్మన్ దేవయ్య ,పాక్స్ డైరెక్టర్ లు,సీనియర్ నాయకులు సురేందర్ నాయక్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తలారి రాజేష్,జిల్లా ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు నాగరాజు, ఏఎంసి వైస్ చైర్మన్ బర్కం మల్లేశం,గ్రామ శాఖ అధ్యక్షులు దావనపెల్లి నర్సయ్య, ఉపాధ్యక్షులు బండారి సురేష్ గౌడ్. ఏఎంసి డైరెక్టర్ బత్తిని వెంకటేష్ గౌడ్, వార్డ్ సభ్యులు అరికిల్లా లావణ్య, రాజశ్రీనివాస్, నందగిరి లక్ష్మి రవీందర్,నాయకులు చొప్పదండి తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగులు హింసకు గురైనరు నేటి

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తుంది

## ఆర్టీసీ( ఐ, ఎన్ ,టి ,యు సి )జనరల్ సెక్రెటరీ కొమరవెల్లి రాజిరెడ్డి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిగత కెసిఆర్ ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికులు భయాందోళనలో గడిపారుఅని కేసీఆర్ తీసుకొచ్చిన వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీలతో ఆర్టీసీ కార్మికులు ఇబ్బందులు పడ్డారు, నేడు నూతన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా.! కానీ గత ప్రభుత్వ "వెల్ఫేర్ అసోసియేషన్" కమిటీలు కొనసాగుతున్నడం ఆర్టీసీ కార్మికులు నిరుత్సాహంలో ఉన్నారు అని తక్షణమే నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కమిటీలను రద్దుచేసి రాజ్యాంగబద్ధమైన ట్రేడ్ యూనియన్లను, అనుమతించాలని కోరారు కొమరవెల్లి రాజిరెడ్డి 29: 0 1 : 2024 నాడు దిల్ షుక్ నగర్ డిపో లో జరగబోయే బహిరంగ సభకు ఆర్టీసీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని. ! ఎస్ డబ్ల్యు యు/ ఐ ఎన్ టి యు సి యూనియన్ లో చేరేందుకు అనేక సంస్థలు వందలాదిగా. ! ముందుకు వస్తున్నాయని అన్నారు కొమరవెల్లి రాజిరెడ్డి హైదరాబాద్ రీజియన్ నూతన కమిటీ ఎన్నుకోవడం హైదరాబాద్ రీజియన్ లోని రాష్ట్ర రీజినల్ జోనల్ కమిటీ ఎన్నుకోవడం జరుగుతుంది ఆర్టీసీ కార్మికులు ప్రతి ఒక్కరూ పాల్గొని ఎస్ డబ్ల్యు యు / ఐ ఎన్ టి యు సి ,జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి అనంతరం బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్టీసీ యూనియన్ ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రెటరీ కొమురెల్లి రాజిరెడ్డి విజ్ఞప్తి చేశారు



## డా. కొప్పుల విజయ్

## కుమార్ కు బెస్ట్ ఇంటర్నేషనల్ సోసియల్ అవార్డు

శంకర్‌పల్లి: జనవరి 27: (వార్త మిర్రర్ న్యూస్): కడప పట్టణానికి చెందిన సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ఛైర్మెన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ కు అరుదైన గౌరవం దక్కింది. ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు శనివారం తమిళనాడులోని హెూసూర్ లో జరిగిన కార్యక్రమంలో లీగల్ అవేర్ నెస్ అండ్ సోసియల్ సర్వీస్ కు సంబందించి విజయ్ కుమార్ చేసిన సేవలకు గాను ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడేమి బోర్డు అడ్వయిజర్ మాస్టర్ బాబు విజయన్, తమిళనాడు మాజీ ఎమ్మెల్యే డా. మనోకరణ్, ఏపీ రిటైర్డ్ జడ్జి డా. హరిదాస్, ఆంకాలాజీ థెరపిస్ట్ డా. శివప్ప కేపీ చేతుల మీదుగా " బెస్ట్ ఇంటర్నేషనల్ సోసియల్ అవార్డు ఇన్ హ్యూమన్ రైట్స్ " ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ తాను సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ లో నేషనల్ ఛైర్మెన్ గ విధులు నిర్వహిస్తూ, ఎంతోమందికి సామాజిక, న్యాయ విభాగల్లో ఎన్నో రకాలుగా సహాయ, సహకారాలు అందించడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో తమ ప్రతినిధులు న్యాయ, సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ భాధితులకు అండగా ఉండి తాము భాధితుల పక్షాణ నిలబడి నేషనల్ హ్యూమన్ రైట్స్ కమీషన్ లో కేసులు వేసి త్వరగా న్యాయం జరిగే విధంగా కృషి చేస్తున్నామన్నారు. తమ సంస్థ ద్వారా అన్నీ జిల్లాలో ఎంతోమందికి న్యాయ సహాయం అందిస్తూ, రాజ్యాంగం, చట్టాలను వాటి విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పిస్తూ, చైతన్యవంతం చేస్తున్నామని అన్నారు. అంతేకాకుండా ఎంతోమంది నిరుపేదలకు, నిరాశ్రాయులకు అనేక రకాలుగా అండగా ఉంటూ, సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం వల్లనే ఈరోజు ఈ అరుదైన గౌరవం రావడానికి కారణం అయిందన్నారు. తనకు ఇంతటి గొప్ప గుర్తింపు రావడానికి సహాయ సహకారాలు అందించిన మిత్రులకు, పెద్దలకు కృతజ్ఞతలు తెలియచేశారు.



## భూసార పరీక్షల పై అవగాహన

మందమర్రి జనవరి 27: వార్త మిర్రర్ ప్రతినిధి

మండలం లోని సారంగపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, పొలాస, జగిత్యాల ప్రతినిధి ముత్యం తిరుపతి భూసార పరీక్ష యొక్క ప్రాముఖ్యత పై రైతులకు అవగాహన కల్పించారు.శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.రైతులు ప్రతి మూడు పంటలకు ఒకసారి తప్పకుండా భూసార పరీక్ష చేయించుకోవాలని,తద్వారా భూమిలో పోషకాల లభ్యతని తెలుసుకోవడం,లభ్య నత్రజని,భాస్వరం,పోటాష్ వంటి ప్రధాన పోషకాలతో పాటు సేంద్రియ కర్బన శాతం,ఉదజని సూచిక,లవణ సాంద్రత తెలుసుకోవడం ద్వారా ఎరువుల వినియోగంలో ఖర్చును తగ్గించుకొని నాణ్యమైన పంటల దిగుబడులు పొందవచ్చని తెలిపారు.రైతుల పొలాల నుండి మట్టి నమూనాలు సేకరించారు.అనంతరం వ్యవసాయ కళాశాల కృషి అనుభవ కార్యక్రమ విద్యార్థులు సుమన్,వెంకటేష్ వేస్ట్ డీ కంపోజరు వినియోగం పై అవగాహన కల్పించారు. ౖతులు ఫిరోజ్,కమల మనోహర్ రావు, మహేందర్, రాయమల్లు, పోషయ్య,మధు, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన

## మహేష్ గౌడ్ సన్మానించిన పెద్దగోని రమేష్ గౌడ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 27

టిపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నీ యువజన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు పెద్దగోని రమేష్ గౌడ్, శక్తి సూపర్ షీ టీం భువనగిరి పార్లమెంటు నాయకురాలు పెద్దగోని మౌనిక గౌడ్ ఆధ్వర్యంలో శనివారం గాంధీభవన్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. మహేష్ గౌడ్ ఎమ్మెల్యే కోటా ద్వారా ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు..



## కళా సుబ్బారావు కల వేదికలో

## నటరాజ్ కూచిపూడి డాన్స్ అకాడమీలో నాట్య ప్రదర్శన

## రాపర్తి స్వాతిక గౌడ్

## - క్రీత్య గౌడ్ అద్భుత కూచిపూడి నాట్య ప్రదర్శన

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి27

శ్రీ త్యాగరాయ గానసభలో కళా సుబ్బారావు కళ వేదికలో కళ సుబ్బారావు జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని, నటరాజ్ కూచిపూడి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి నాట్య ప్రదర్శన,చేసిన చిన్నారులు. అద్భుతమైన కళా ప్రదర్శనతో చూపరులను ,ఆకట్టుకొని నిర్వాహకులను మెప్పించిన చిన్నారులు స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్- ఉషశ్రీ కుమార్తెలు రాపర్తి స్వాతిక గౌడ్- క్రీత్య గౌడ్ చిన్నారులు అద్భుత కూచిపూడి ప్రదర్శనను, నిర్వాకులు పాఠశాల ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు, చిన్నారుల తల్లిదండ్రులు అభినందించారు. చిన్నారుల ప్రదర్శన చూసిన స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సాంప్రదాయ ,నృత్యాల్లో పిల్లల్ని ప్రోత్సహించాలని, భారతీయ సాంప్రదాయాన్ని నిలబెట్టాలని.పాశ్చాత్తా సంస్కృతి నృత్యాలకు , పిల్లల్ని దూరంగా ఉంచి భారత సంస్కృతికి అద్దం పట్టేలా పిల్లల్ని పెంచాలని అన్నారు రాపర్తి సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..



## ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ

## నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 27

చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో నాలుగైదు మండలాలకు కేంద్రంగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం పేద మధ్యతరగతి కుటుంబాలు చదువులకు దూరం అయ్యే పరిస్థితి ఏర్పడిందని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు, రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించడం జరిగింది. 2016లో సీఎం కెసిఆర్ గారికి మెమోరండం ఇవ్వబోతే 21 మంది ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకుల పై అక్రమంగా కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని విద్యార్థి సంఘ నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కలసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్,నాయకులు రత్నం శ్రీకాంత్,ఆవుల శివాజీ,మనోజ్, నత్తి నరేష్, దాసరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు



వార్త మిర్రర్ జగిత్యాల జిల్లా ప్రతినిధి(జనవరి 27): జగిత్యాల రూరల్ మండలం పెరుకపల్లె గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన బెజ్జంకి అనిల్..అసలే పేదరికం.. దీనికితోడు అనారోగ్యం.. ఆపై ఆర్థిక భారం.. ఖరీదైన ఆసుపత్రులకు వెళ్లి వైద్య చికిత్స పొందలేని దయనీయ స్థితి.. అనిల్ కు రెండు కిడ్నీలు ఇన్ఫెక్షన్ కు గురికావడం వల్ల అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ప్రస్తుతం ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. వీరికి స్వంత ఇల్లు లేకపోవడం వల్ల అద్దె ఇంట్లో నివసిస్తున్నారు.ఇతనికి భార్య,కుమారుడు, కూతురు ఉన్నారు. వీరిని పోషించుకుంటూ జీవనం కొనసాగించిన అనిల్... గత కొన్ని రోజుల నుండి రెండు కిడ్నీలు ఇన్ఫెక్షన్ కు గురి కావడంతో, వైద్యం కోసం ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చేరడం తో వైద్యం చేయించడానికి కూడ డబ్బు లేకపోవడం వల్ల బాధితుడి కుటుంబసభ్యులు అపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు.. కానీ వైద్యులు చికిత్స చెయ్యడానికి అవసరమైన వైద్య పరీక్షలు, తదితర చికిత్సల కోసం సుమారు 10 లక్షలు వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలపడంతో బాధిత కుటుంబం వారు దాతల కోసం ఎదురు చూస్తున్నారు. రెక్కాడితే గాని డొక్కా నిండని మా కుటుంబ పరిస్థితి, అంత డబ్బు వెచ్చించేది ఎలా అని బాధిత కుటుంబసభ్యులు, వారి బంధువులు ఆందోళన చెందుతున్నారు. మెరుగైన చికిత్స కోసం ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందిస్తేనే చికిత్స చేయించే పరిస్థితిలో ఉన్నామని బాధిత కుటుంబసభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు చొరవ చూపి ఆర్థికసాయం అందించాలని బాధిత కుటుంబసభ్యులు, వారి బంధువులు కోరుతున్నారు..ఆర్థిక సాయం చేసేవారు: 9652886357,9492458373 నంబరుకు ఫోన్ పే ద్వారా పంపగలరు.





## స్వాతంత్ర్య సమరయోధులు గంగాధర్ కు పలువురి నివాళులు

మిర్యాలగూడ, జనవరి 27:-( వార్త మిర్రర్) కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దలు కిశే. గంగాధర్ మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, గాయం ఉపేందర్ రెడ్డిలు నివాళులార్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ కౌన్సిలర్ ఉదయ్ భాస్కర్ గౌడ్, రాజేష్ నాయక్ పాల్గొన్నారు.స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ సైనికులు, కీ.శే గంగాధర్ 4వ వర్ధంతి సందర్భంగా శనివారం మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద విగ్రహానికి మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహారెడ్డి తనయులు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మెరుగు రోశయ్య, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మోహిస్సాన్ ఆలీ, దీరావత్ స్కైలాబ్ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మక్దూం పాషా, మున్సిపల్ కౌన్సిలర్లు, బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సినిమా

## భైరవకోన కోసం సోలో డేట్?



సంక్రాంతి టైంలో రిలీజ్ డేట్ల గురించి ఎంత పంచాయితీ నడిచిందో తెలిసిందే. అనివార్య పరిస్థితుల్లో ఈగల్ చిత్రాన్ని పండుగ రేసు నుంచి తప్పించారు. ఫిబ్రవరి 9న సోలో రిలీజ్ డేట్ ఇస్తామన్న నిర్మాతల మండలి హామీ మేరకే ఈగల్ మేకర్స్ ఆ చిత్రాన్ని సంక్రాంతి పోటీ నుంచి తప్పించారు.కానీ ఇప్పుడు చూస్తే ఫిబ్రవరి 9న మరో మూడు సినిమాలు రాబోతున్నాయి. అందులో వైఎస్ జగన్ బయోపిక్ యాత్ర-2, అనువాద చిత్రం లాల్ సలాం గురించి పెద్దగా కంగారు లేదు. కానీ ఊరి పేరు భైరవకోన సినిమా నుంచి మాత్రం ఇబ్బంది తప్పదని భావిస్తోంది ఈగల్ టీమ్. అందుకే సోలో రిలీజ్ డేట్ హామీ గురించి ప్రస్తావిస్తూ నిర్మాతల మండలికి లేఖ కూడా రాశారు.దీంతో మండలి పెద్దలు ఈ విషయమై సమావేశం నిర్వహించారు. కానీ ఊరి పేరు భైరవకోన చిత్ర బృందం మాత్రం ఫిబ్రవరి 9నే రావాలని పట్టుబట్టి ఉన్నట్టు తెలుస్తుంది. వాళ్లను కన్విన్స్ చేయడానికి నిర్మాతల మండలి కొత్త ప్రతిపాదన చేసినట్లు సమాచారం. ఈ సినిమాను వారం రోజులు వాయిదా వేసుకుంటే దానికి సోలో రిలీజ్ డేట్ దక్కేలా చూస్తామన్నారట. వరుణ్ తేజ్ సినిమా ఆపరేషన్ వాలెంటైన్, గోపీచంద్ సినిమా భీష్మ 16న రావాల్సి ఉన్నాయి. అయితే ఆ రెండు చిత్రాలు వాయిదా పడే సూచనలు ఉండడంతో.. ఆరోజు మరే మరే సినిమా రాకుండా చూస్తామని ఫిబ్రవరి 9న ఖాళీ చేయాలని ఊరి పేరు భైరవకోన టీంను కోరినట్లు సమాచారం. మరి ఈ ప్రతిపాదనకు ఆ చిత్ర బృందం ఒప్పుకుంటుందో లేదో చూడాలి.

## అంతు చిక్కని అల్లు అర్జున్ ప్లానింగ్



నిన్న గీత ఆర్ట్స్ బ్యానర్ లో బోయపాటి శీను దర్శకుడిగా అల్లు అరవింద్ కొత్త ప్రాజెక్టు అనౌన్స్ చేయడం ఫ్యాన్స్ ని ఆశ్చర్యపరిచింది. ఎప్పుడో సరైనోడు టైంలో ఇచ్చిన కమిట్ మెంట్ ఇప్పుడు కార్యరూపం దాలుస్తోంది. అయితే హీరో ఎవరో చెప్పకపోవడంతో ఇది అల్లు అర్జున్ తోనే అయ్యుంటుందని అభిమానులు భావిస్తున్నారు. కానీ దీనికి సంబంధించి ఎలాంటి సాలిడ్ లీక్ బయటికి రాలేదు. ఒకవేళ కాసేపు నిజమే అనుకున్నా బన్నీ ప్లానింగ్ అంతుచిక్కని రీతిలో కనిపిస్తోంది. ప్రస్తుతం పుష్ప 2 ది రూల్ పూర్తి చేసే పనిలో బిజీగా ఉన్నా తర్వాత చేయబోయే సినిమాల మీద సస్పెన్స్ కొనసాగుతోంది. అధికారికంగా అల్లు అర్జున్ కమిట్ మెంట్ ఇచ్చింది ఇద్దరికే. ఒకరు త్రివిక్రమ్ శ్రీనివాస్. ఇది ఆయన రెగ్యులర్ గా డీల్ చేసే ఫ్యామిలీ తరహా సబ్జెక్టు కాదు. ప్యాన్ ఇండియా రేంజ్ లో ఫాంటసీ టచ్ ఉంటుందని గతంలో నిర్మాత నాగవంశీ ఓ సందర్భంలో అన్నారు. కానీ స్క్రిప్ట్ కి చాలా టైం అవసరం కానుంది. మరొకరు సందీప్ రెడ్డి వంగా. యానిమల్ నిర్మాతలు టి సిరీస్ ఆల్రెడీ అడ్వాన్స్ కూడా ఇచ్చారని టాక్. అయితే వంగా ప్రభాస్ స్పిరిట్, యానిమల్ పార్క్ అయ్యాకే బన్నీతో చేతులు కలుపుతాడు. ఈలోగా బన్నీ ఆట్లీతో ఓ సినిమా చేయొచ్చనే ప్రచారం జోరుగా తిరుగుతోంది. ఇప్పుడు హఠాత్తుగా బోయపాటి శీను వచ్చి చేరారా అనేది వేచి చూడాల్సిన ప్రశ్న. ప్రకటనలో మాస్ కాంబో అన్నారు కానీ హీరో పేరు క్లూ లేకుండా చూసుకున్నారు. పుష్ప తర్వాత కథల విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటున్న అల్లు అర్జున్ ఆ కారణంగానే వేణు శ్రీరామ్ కి ఐకాన్ ఓకే చేసి తర్వాత డ్రాప్ అయ్యాడు. అతను నితిన్ తో తమ్ముడు చేసుకుంటున్నాడు. నిర్మాత దిల్ రాజు సైడయ్యారు. బాలయ్యతో అఖండ 2 తాలూకు న్యూస్ కూడా చక్కర్లు కొడుతోంది. చాలా ఆసక్తికరంగా కనిపిస్తున్నా ఈ కోణాల వెనుక చిక్కుముడి వీడాలంటే ముందు హీరో సంగతి తేలాల్సిందే.



## దేవర.. అంత భారాన్ని మోయగలడా?



ఆర్ఆర్ఆర్ తర్వాత జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న చిత్రం దేవర మీద ఏ స్థాయిలో అంచనాలు ఉన్నాయో తెలిసిందే. దర్శకుడు కొరటాల శివ చివరి చిత్రం ఆచార్య డిజాస్టర్ అయినప్పటికీ ఆ ఇంపాక్ట్ ఏమీ దేవర మీద పడలేదు.మొదటి నుంచే భారీ హైప్ తెచ్చుకున్న ఈ సినిమాకు అందుకు తగ్గట్లే బిజినెస్ జరుగుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి.ముందు అనుకున్న ప్రకారం ఏప్రిల్ 5న దేవర రిలీజ్ అయ్యే అవకాశాలు దాదాపుగా లేనప్పటికీ.. సినిమాకు ఓవర్సీస్ డీల్ పూర్తయినట్లు తాజా సమాచారం. హంసిని ఎంటర్టైన్మెంట్స్ అనే సంస్థ ఏకంగా 27 కోట్లు పెట్టి దేవర ఓవర్సీస్ రైట్స్ కొనుక్కుందట. ఇది టాలీవుడ్ చరిత్రలోనే బిగ్గెస్ట్ ఓవర్సీస్ డీల్స్ లో ఒకటని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఓవర్సీస్ రైట్స్ 27 కోట్లు పలికాయి అంటే.. దేవర అక్కడ ఏకంగా 5.5 మిలియన్ డాలర్ల వసూళ్లు రాబట్టాలి. సోలో హీరోగా ఎన్టీఆర్ చివరి సినిమా అరవింద సమేత ఓవర్సీస్ లో రెండున్నర మిలియన్ డాలర్ల దాకా కలెక్షన్లు తెచ్చుకుంది. ఆర్ఆర్ఆర్ తర్వాత ఎన్టీఆర్ ఇమేజ్, ఫాలోయింగ్, మార్కెట్ ఎంత పెరిగినప్పటికీ.. ఐదున్నర మిలియన్ డాలర్ల టార్గెట్ అంటే మోయలేని భారమే. రాజమౌళి, ప్రభాస్ పక్కన సినిమాలు పక్కన పెడితే.. ఇంకే స్టార్ హీరో కూడా ఇప్పటిదాకా సోలోగా నాలుగు మిలియన్ల మార్కును కూడా అందుకోలేదు. అలాంటిది

## లంగా ఓణీలో శ్రీలీల ఫోజులు

రీసెంట్ గా శ్రీలీల గుంటూరు కారం చిత్రంలో మహేష్ బాబుకి జోడిగా నటించింది. ఎప్పటిలాగే డ్యాన్స్ ఇరగదీసింది. అయితే ఆశించిన స్థాయిలో గుంటూరు కారం చిత్రం బాక్సాఫీస్ వద్ద రాణించలేదు. బెంగుళూరు బ్యూటీ శ్రీలీల టాలీవుడ్ లోకి మెరుపులా దూసుకువచ్చింది. పెళ్ళిసంద చిత్రంతో పరిచయమైన ఈ కుర్రభామ తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ల స్థానాలకు సైతం ఎసరు పెట్టేసింది.ధమాకా చిత్రంతో అయితే శ్రీలీల ఒక ఊపు ఊపేసింది అనే చెప్పాలి. డ్యాన్స్, యాక్టింగ్, అందం ఇలా ప్రతి అంశంలో ఆమెకి తిరుగులేదు. ప్రస్తుతం టాలీవుడ్ లో ఉన్న బెస్ట్ ఫిమేల్ డ్యాన్సర్లలో శ్రీలీల ఒకరు. శ్రీలీల తన అందం, చలాకీతనం, నాట్యంతో టాలీవుడ్ లో చాలా మంది స్టార్ హీరోయిన్లకు ఆల్మోస్ట్ చెక్ పెట్టేసింది. ఇంతకు ముందు స్టార్ హీరోల సినిమాలంటే రష్మిక, పూజా హెగ్డే లాంటి ముద్దుగుమ్మల పేర్లు వినిపించేవి. శ్రీలీల సునామీలా దూసుకువచ్చి వారి ప్రభావాన్ని తగ్గించేసింది. ఆమె గ్లామర్, డ్యాన్స్ స్కిల్స్ చూస్తుంటే ఫ్యూచర్ లో టాలీవుడ్ ని ఏలడం ఖాయం అని ప్రేక్షకులు అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్లుగానే ఈ బ్యూటీకి వరుస ఆఫర్స్ క్యూ కడుతున్నాయి. రీసెంట్ గా శ్రీలీల గుంటూరు కారం చిత్రంలో మహేష్ బాబుకి జోడిగా నటించింది. ఎప్పటిలాగే డ్యాన్స్ ఇరగదీసింది. అయితే ఆశించిన స్థాయిలో గుంటూరు కారం చిత్రం బాక్సాఫీస్ వద్ద రాణించలేదు. తాజాగా శ్రీలీల పదహారణాల తెలుగు పిల్లలా లంగా ఓణీలో కొలను ఒడ్డున ఉయ్యాలా ఊగుతూ కనిపించింది. శ్రీలీల నిలువెత్తు సొగసుతో మురిపించే విధంగా ఫోజులు ఇచ్చింది. క్యూట్ స్మైల్, చిరకత్తుల్లాంటి చూపులకు కుర్రకారు వెర్రెత్తిపోతున్నారు. అంత హాట్ గా

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038